బైబిల్ మూల సూత్రాలు

# జీవానికి ద్వారం



పెల్లగించే జీవపు ఆత్మ మాటలను కలిగిఉంది

బైబిల్ మూల సూత్రాలు

# జీవానికి
# ద్వారం

బైబిల్ మూల సూత్రాలు

# జీవానికి ద్వారం

MediaServe

**THE GATE TO LIFE**
This edition in Telugu first published, 2013

Copyright © 2013 Victura & FL Media
All rights reserved

Published by MediaServe
www.mediaserve.org

ISBN 978-1-906389-29-1

Original English edition, copyright
© 2000 Victura & FL Media. All rights reserved

Printed in India, 2013

***The Gate to Life*** is also available
on the Internet at www.biblekeys.org

**Acknowledgments**
Scripture quotations are from the Holy Bible, Telugu-O.V.,
copyright © The Bible Society of India. All rights reserved

# జీవ ద్వారంలోనికి స్వాగతం

మొదటి పాఠమును ప్రారంభించడానికి ముందు దయచేసి ఈ క్లుప్త ఉపోద్ఘాతాన్ని చదవండి. ఇది "జీవానికి ద్వారం" అను ఈ పుస్తక ఉద్దేశాన్ని మరియు ఇందలి పాఠాలను ఎలా ఉపయోగించాలోమీకు వివరిస్తుంది.

### "జీవానికి ద్వారం" అంటే ఏమిటి?

*జీవానికి ద్వారం అను పుస్తకం బైబిల్ మూల ఉపదేశాలతో కూడిన ఒక పాఠాల సంపుటి. ఇందలి ప్రతి పాఠం నీ జీవితాన్ని నిర్మించుకోడానికి అవసరమైన ధృఢ పునాది రాళ్ళను నీకు సమకూర్చుతుంది. ఈ పుస్తకం బైబిల్‌ను సరిగా ఉపయోగించుకొనుటకూ మరియు అందలి దేవుడు నీ కొరకు దాచియుంచినదానంతటినీ నీవు పొందుటకు నేర్పుతుంది.*

### జీవానికి ద్వారంను ఎలా ఉపయోగించాలి?


- ఈ పుస్తకములో సూచించిన వాక్యములను ఎల్లప్పుడు నీ బైబిల్‌లో వెదకి కనుగొను.
- ఆ వాక్యాలను నీ బైబిల్‌లో మార్క్ చేసుకో లేక అండర్‌లైన్ చేసుకో.
- నీవు పరిశీలించిన విషయాల్ని, నీ ప్రశ్నలను మరియు వాటి జవాబులను వ్రాసుకోడానికి ఒక నోట్ పుస్తకాన్ని నీ వద్ద ఉంచుకో.
- కొన్ని బైబిల్ వాక్యాల్ని కంఠస్థం చేయి, కనీసం ప్రతి పాఠం చివరలో ఇచ్చిన వాక్యాలనైనా కంఠస్థం చేయి.

## విభాగములు మరియు వాటి చిహ్నాలు



### బైబిల్ ఉపదేశం

ఇది ప్రతి పాఠం ప్రారంభంలో ఉండే "బైబిల్ ఉపదేశం" అను విభాగానికి చిహ్నం. ఇది మన అధ్యయన పాఠం యొక్క అంశాన్ని బోధిస్తుంది.



### బైబిల్ అన్వేషణ - స్వీయ అధ్యయనం


ఈ విభాగంలో నీవు చేయవలసిన పనులు (అభ్యాసాలు) ఉంటాయి. ఇవి బైబిల్ ఏమి చెప్తుందో గ్రహించుటకు నీకు దోహదపడుతుంది. కాబట్టి వాటిని నీ జీవితానికి అన్వయించుకోవచ్చు.



### కార్యాచరణ సమయం: వాక్య ప్రకారం నడచుకో!

క్రియలు లేని విశ్వాసము మృతము కాబట్టి ప్రతి పాఠం పూర్తయిన తరువాత నీవు ఏమి నేర్చు కొన్నావో దాన్ని కార్యరూపములో పెట్టుమని మేమెప్పుడూ నిన్ను ప్రోత్సహిస్తున్నాం. అలా చేసినప్పుడు తప్పని సరిగా దేవుని దీవెనలు నీకు కలుగుతాయి.

## విభాగములు మరియు వాటి చిహ్నాలు (కొనసాగింపు)



### కంఠస్థ సమయం: బైబిల్ వాక్యములను కంఠస్థం చేయి

నీవు కంఠస్థం చేయుటకు ప్రతి పాఠంలోను ఒకటి లేక రెండు ముఖ్య బైబిల్ వాక్యాలను ఎంపిక చేసాం. అవి నీకు కంఠస్థం వచ్చేవరకు బిగ్గరగా చదువుట ఒక మంచి పద్ధతి. ప్రతి దినం వాటిని క్రమంగా ధ్యానం చేయి. మరియు అవి నీ జీవితంలో ఒక భాగం కానిమ్ము.



### స్తుతి సమయం

దేవున్ని స్తుతించి, ఆరాధించుమని నిన్ను ప్రోత్సహిస్తున్నాం. దేవుడెంత అద్భుతకరుడో ఆయనతో చెప్పు, లేక ఆయన నామమును గూర్చి స్తుతులు పాడు.

**జీవానికి ద్వారం లోనికి స్వాగతం! దేవుడు నిన్ను ఆశీర్వదించును గాక!**

## బైబిల్ పుస్తకముల పేర్లు - వాటి సంక్షిప్త రూపములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| **పాత నిబంధన** | | యెషయా | యెషయా | అపొస్తలుల కార్యాలు | అపొ కా |
| ఆదికాండము | ఆది | యిర్మీయా | యిర్మీయా | రోమ్ వారికి లేఖ | రోమ్ |
| నిర్గమకాండము | నిర్గమ | విలాప వాక్యాలు | విలాప | కొరింతువారికి లేఖ 1 | 1 కొరింతు |
| లేవీయకాండము | లేవీ | యెహెజ్కేలు | యెహె | కొరింతువారికి లేఖ 2 | 2 కొరింతు |
| సంఖ్యాకాండము | సంఖ్యా | దానియేలు | దాని | గలతీయవారికి లేఖ | గలతీ |
| ద్వితీయోపదేశకాండము | ద్వితీ | హోషేయ | హోషేయ | ఎఫెసువారికి లేఖ | ఎఫెసు |
| యెహోషువ | యెహో | యోవేలు | యోవేలు | ఫిలిప్పీ వారికి లేఖ | ఫిలిప్పీ |
| న్యాయాధిపతులు | న్యాయా | ఆమోసు | ఆమోసు | కొలస్సయివారికి లేఖ | కొలస్సయి |
| రూతు | రూతు | ఓబద్యా | ఓబద్యా | తెస్సలోనీకవారికి లేఖ 1 | 1 తెస్స |
| 1 సమూయేలు | 1 సమూ | యోనా | యోనా | తెస్సలోనీకవారికి లేఖ 2 | 2 తెస్స |
| 2 సమూయేలు | 2 సమూ | మీకా | మీకా | తిమోతికి లేఖ 1 | 1 తిమోతి |
| 1 రాజులు | 1 రాజులు | నహూము | నహూము | తిమోతికి లేఖ 2 | 2 తిమోతి |
| 2 రాజులు | 2 రాజులు | హబక్కూకు | హబక్కూకు | తీతుకు లేఖ | తీతు |
| 1 దినవృత్తాంతాలు | 1 దిన | జెఫన్యా | జెఫన్యా | ఫిలేమోనుకు లేఖ | ఫిలేమోను |
| 2 దినవృత్తాంతాలు | 2 దిన | హగ్గయి | హగ్గయి | హెబ్రూవారికి లేఖ | హెబ్రూ |
| ఎజ్రా | ఎజ్రా | జెకర్యా | జెకర్యా | యాకోబు లేఖ | యాకోబు |
| నెహెమ్యా | నెహెమ్యా | మలాకీ | మలాకీ | పేతురు లేఖ 1 | 1 పేతురు |
| ఎస్తేరు | ఎస్తేరు | | | పేతురు లేఖ 2 | 2 పేతురు |
| యోబు | యోబు | **పాత నిబంధన** | | యోహాను లేఖ 1 | 1 యోహాను |
| కీర్తనలు | కీర్తన | మత్తయి | మత్తయి | యోహాను లేఖ 2 | 2 యోహాను |
| సామెతలు | సామె | మార్కు | మార్కు | యోహాను లేఖ 3 | 3 యోహాను |
| ప్రసంగి | ప్రసంగి | లూకా | లూకా | యూదా లేఖ | యూదా |
| పరమగీతం | పరమ | యోహాను | యోహాను | ప్రకటన | ప్రకటన |

## విషయ సూచిక


### మొదటి పాఠం
దేవుడు అద్భుతమైన తండ్రి .................... 9

### రెండవ పాఠం
యేసు అద్భుతమైన రక్షకుడు .................... 17

### మూడవ పాఠం
నీవు పరిశుద్ధాత్మతో నింపబడగలవు .................... 29

### నాల్గవ పాఠం
దేవుని వాక్యము సత్యం - అది నిన్ను స్వతంత్రునిగా చేస్తుంది! .................... 41

### ఐదవ పాఠం
నీ నూతన జీవితం .................... 49

# దేవుడు అద్భుతమైన తండ్రి

**ఈ పాఠాన్ని గూర్చి:**

జీవానికి ద్వారం అనే ఈ పుస్తకంలోని మొదటి పాఠానికి స్వాగతం. ఈ రోజు దేవున్నిగూర్చిన బైబిల్ ప్రాథమిక సత్యాలను నీవు నేర్చుకుంటావు. ప్రశ్నలన్నిటికి జవాబులు బైబిల్‌లోనే ఉన్నాయి; నీకవసరమైన సత్యమంతటినీ బైబిలే నీకు తెలియ జేస్తుంది.

ఈ రోజు ప్రశ్నలు:

- **దేవుడెవరు?**
- **దేవుడెలా ఉంటాడు?**
- **నేను దేవుడ్ని ఎలా తెలిసికోగలను?**



## 1 దేవుడెవరు?

### దేవుడు సృష్టికర్త

ఆది 1:1 **"ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను"** అని బైబిల్ చెప్పుతుంది.

భూమిగాని లేక ఆకాశంగాని ఉనికిలో లేని ఒకానొక కాలం ఉంది. అప్పుడు పగలు, రాత్రులు లేవు. మరియు అసలు జీవరాశియే లేదు. జీవం కలిగి ఉన్నది దేవుడొక్కడు మాత్రమే.

ఆది 1:3 (ఆదికాండం 1 వ అధ్యాయం పూర్తిగా చదువు) అయితే దేవుడు స్త్రీ పురుషులను మరియు వారు నివసించుటకు ఒక సుందర లోకాన్ని సృష్టించాలని ఆశించాడు. శూన్యంలోనుండి ఆయన సమస్తాన్ని సృష్టించాడు. దేవుడు - "వెలుగు కమ్మని" పలికినవెంటనే వెలుగు సృష్టించబడింది. లోకమంతటిని సృష్టించిన తరువాత మొట్టమొదటి మానవులైన ఆదాము, హవ్వలను దేవుడు సృష్టించాడు.

### దేవుడొక్కడే

ద్వితీ 6:4 దేవుడొక్కడే, ఆయనే బైబిల్‌లో చెప్పుతున్న దేవుడు. **"మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా"**. అయినప్పటికీ మానవులు ఎల్లప్పుడు తమ స్వంత దేవుళ్ళను


కీర్తన 115:2-8 మరియు విగ్రహాలను, అవి దేవుని వలె ఉండనప్పటికినీ సృష్టించు కొంటున్నారు. దేవుడు

1 కొరింతు 12:2 మాట్లాడతాడు, కాని అవి మాట్లాడలేవు. దేవుడు చూస్తాడు, కాని అవి చూడలేవు. దేవుడు నీకు సహాయం చేస్తాడు కాని అవి నీకు ఏ సహాయం చేయజాలవు.

ఒకవేళ నీవు కఱ్ఱ, మట్టి మరియు లోహ విగ్రహాలయందు నమ్మకం పెట్టుకోకపోవచ్చు. కాని ఏది నీకు దేవుడు? నీవు దేనియందు నమ్మకం పెట్టుకున్నావో అదే నీకు దేవుడు!

## దేవుడెవరు? (కొనసాగింపు)

నీ డబ్బు, నీ సామాజిక స్థాయి,నీ సాంప్రదాయాలు, నీ స్వయం ఇవన్నీ మనకు మనం సృష్టించుకున్న దేవుళ్ళు. కాని దేవుడు విగ్రహాలు లేక మనం సృష్టించుకున్న దేవుళ్ళవలె ఆయన సృష్టించబడినవాడు కాదు. ఆయనే సమస్తాన్ని సృష్టించినవాడు, మరియు ఆయనే మన సృష్టికర్త, ఏకైక దేవుడు.




విగ్రహం నీకెన్నడూ ఏమీ ఇవ్వలేదు. కాని దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు, ఉత్తమమైన దాన్ని ఇస్తున్నాడు.

### దేవుడు తండ్రియైయున్నాడు

లూకా 3:38 దేవుడు అద్భుత ప్రేమగల తండ్రి, "ఆదాము దేవునికి కుమారుడు" అని బైబిల్ చెపుతుంది. ఆదాము సంతతిగా దేవునితో మనకుగల సంబంధం తండ్రి కుమారుల అనుబంధం.

తండ్రి ఏమి చేస్తాడో దానిని దేవుడు అదే విధంగా మనయెడల చేస్తాడు:

కీర్తన 139:13-16
- ఆయనే నీకు మూలము - అది భౌతికంగా కాకపోవచ్చు - నీవు మరొకరిలా కాకుండా, నీవున్నట్టుగాను పుట్టాలని ఆయన ఉద్దేశించాడు.

మత్తయి 6:25-33
- ఆయన నిన్నుగూర్చి శ్రద్ధకలిగియున్నాడు, నీవు అన్నవస్త్రాలు కలిగియుండాలని మరియు సురక్షితంగా ఉండాలని ఆయన నీ పట్ల శ్రద్ధ కనపరుస్తున్నాడు.

మత్తయి 6:26
కీర్తన 8:3-8
- నీవు ఆయనకి ఎంతో ప్రాముఖ్యమైన వాడవు. సమస్త జీవరాశులకంటే నిన్ను అధిక విలువైన వాడ్నిగా ఆయన నిన్ను ఎంచాడు. మరియు ఆయన నీకు ఔన్నత్యాన్ని, ఘనతను అనుగ్రహించాడు. సృష్టినంతటిని ఏలుబడి చేసే అధికారాన్ని ఇచ్చాడు.
- ఆయన నిన్ను ప్రేమిస్తున్నాడు మరియు నీవు సంతోషంగా ఉంటే ఆయన సంతోషిస్తాడు.
- నీతో ప్రతి రోజూ సహవాసం కలిగి ఉండాలని ఆయన ఆశకలిగి ఉన్నాడు.



## 2 దేవుడు ఏ విధంగా ఉంటాడు?


బైబిల్ దేవుని గూర్చిన అనేక విషయాలను మనకు చెబుతుంది. దేవునిని గూర్చి అధికంగా తెలుసుకొనుటకు ఉత్తమమార్గం బైబిల్‌ని చదువుతూ ఉండడమే. ఈ రోజు నీవు దేవునిని గూర్చి కొన్ని ముఖ్య విషయాలను నేర్చుకొంటావు.

### దేవుడు మంచివాడు

1 యోహాను 4:8 దేవుడు మంచివాడు. ఆయన ప్రతి ఒక్కరినీ ప్రేమిస్తున్నాడు. "దేవుడు ప్రేమాస్వరూపి" అని బైబిల్ మనకు చెబుతుంది. ఆయన నిన్నెరిగియున్నాడు, ఆయన నిన్ను ప్రేమించి నీవు పుట్టకముందే నిన్ను గూర్చి గొప్ప ఉద్దేశాలను కలిగియున్నాడు. కాబట్టి నీవు ఆయనను నిస్సందేహంగా నమ్మవచ్చు. నీవు ఒక విషయాన్ని గూర్చి ఆలోచించక ముందే నీవు ఏమి ఆలోచిస్తున్నావో ఆయనకు తెలుసు. దేవుని మంచితనాన్ని గూర్చి ఆయనకు కృతజ్ఞతలు చెల్లించే వ్యక్తులతో బైబిల్ నిండి ఉంది:

కీర్తన 136:1 **"యెహోవా దయాళుడు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి"** కీర్తనల గ్రంథము ఇటువంటి అద్భుతమైన స్తుతి పాటలతో నిండియుంది.

### దేవుడు గొప్పవాడు, మహాఘనుడు



దేవుడు మనం ఊహించగలదానికంటే గొప్పవాడు. యెషయా ప్రవక్త చెబుతున్నది వినండి
యెషయా 40:12-15 **"తన పుడిసిటిలో జలములు కొలిచినవాడెవాడు? జేనతో ఆకాశముల కొలచూచినవాడెవాడు? భూమిలోని మన్నుకొలపాత్రలో ఉంచినవాడెవాడు? త్రాసుతో పర్వతములను తూచినవాడెవాడు? తూనికచేత కొండలను తూచినవాడెవాడు?"** దీని అర్థమే మంటే నీవు దేవుని స్నేహితుడవైతే, దేవుని బిడ్డవైతే, నీవు ఎంతో శక్తివంతుడైన తండ్రిని
కీర్తన 46:1 మరియు స్నేహితున్ని కలిగియున్నా వన్న మాట. ఆయనే నీ ఆశ్రయం, బలం; మరియు ఆయన నీకు
లూకా 10:19 సహాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాడు.

## దేవుడు ఏ విధంగా ఉంటాడు? (కొనసాగింపు)

### దేవుడు పరిశుద్ధుడు మరియు నీతిమంతుడు

దేవుడు పరిశుద్ధుడు మరియు నీతిమంతుడైయున్నాడు. అంటే తప్పైన ప్రతిదాన్ని మరియు పాపపూరితమైన ప్రతిదాన్ని ఆయన అసహ్యించుకుంటాడు. ఆయనే లోకాన్ని సృష్టించాడు. మనం ప్రకృతితోను మరియు ఒకరితోనొకరమూ ఎలా సామరస్యంగా జీవించగలమో ఆయన ఎరుగును. ఈ లోకాన్నిగాని, లేక తోటి మానవులను గాని నాశనం చేయడానికి మనకు హక్కులేదు. కాబట్టి ఈ లోకాన్ని, మానవ జాతిని కాపాడి సంరక్షించడం కోసం మరియు దుష్టత్వం నుండి మనల్ని తప్పించడానికి దేవుడు చట్టాలను లేక కట్టడలను, నియమాలను మనకిచ్చాడు.

ద్వితీ 4:24 **"ఏలయనగా నీ దేవుడైన యెహోవా దహించు అగ్నియు రోషముగల దేవుడై యున్నాడు"** అని బైబిల్ చెపుతుంది. ఏ మానవుడు ఆయన్ని దర్శించి బ్రతికి ఉండలేదు. ఎందుకంటే మానవులందరూ పాపులైయున్నారు. దీని అర్థమేమిటి? ఇక ఏ మనిషికైనా బ్రతికియుండే అవకాశముందా? ఆఁ! యేసుక్రీస్తు ద్వారా ఉంది. మన బ్రతుకుల్లో ఎన్నో అక్రమాలు, లోపములు ఉన్నప్పటికీ దేవునితో సహవాసం కలిగి ఉండడానికి దేవుడు ఒకే ఒక మార్గాన్ని ఏర్పాటు చేసాడు. (అదెలాగో తరువాతి పాఠంలో వివరించబడుతుంది).

## 3 దేవుణ్ణి నేనెలా తెలిసికోగలను?

### • బైబిల్ ద్వారా

దేవుని గురించి తెలుసుకోవడానికి మనకున్న అతిముఖ్యమైన ఆధారం బైబిల్. ఈ బైబిల్
కీర్తన 119:130 దేవుని వాక్కు. ఆయన్ని గురించి మనం తెలుసుకోవలసిన ప్రతి విషయాన్ని బైబిల్ మనకు తెలియజేస్తుంది. దేవుని వాక్యం వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును. కాబట్టి ఈ పాఠాల్లోని ప్రతి విషయమూ బైబిల్ మీదనే ఆధారపడి ఉంది.
ఈ బైబిల్ మనకు సత్యాన్ని బోధిస్తుంది. గనుక మనం దానిపై ఆధారపడవచ్చు.

### • పరిశుద్ధాత్మ ద్వారా

పరిశుద్ధాత్ముడు దేవుడైయున్నాడు. నీవు ఈ కోర్సును ప్రారంభించడానికి అధ్యయనం
యోహాను 16:13 చేయడానికి నిన్ను ప్రేరేపించినది ఆయనే. నీవు బైబిల్ చదివేటప్పుడు నీ మనోనేత్రాలు తెరచివెలిగించువాడు ఆయనే. పరిశుద్ధాత్మ నిన్ను సర్వసత్యంలోనికి నడిపించును.
ఈ రోజునుండి నీవు ఈ విధంగా ప్రార్థించు-

**పరిశుద్ధాత్మ దేవా! దేవుని వాక్యంను అర్థం చేసుకొని విశ్వాసంలో అభివృద్ధి చెందే విధంగా నా మనోనేత్రాలు తెరువు. యేసు నామంలో ప్రార్థిస్తున్నాను. ఆమేన్!**

### అభినందనలు!

నీవు మొదటి పాఠాన్ని అధ్యయనం చేశావు.
ఇక ఇప్పుడు నీవు చేయవలసిన పనులున్నాయి. నీ అంతట నీవే సత్యాన్ని కనుగొనడానికి మరియు నీవు నేర్చుకొన్న దాన్ని అన్వయించుకొనుటకు **బైబిల్ అన్వేషణ** నీకు సహాయపడుతుంది.

## బైబిల్ అన్వేషణ



**అభ్యాసం 1: కీర్తనలు 62 మరియు కీర్తన 103లోని దేవుని గూర్చిన వర్ణనలను ఒక పట్టికగా వ్రాయుము.**



**అభ్యాసం 2 : నీవు ఎవరియందు లేద దేనియందునమ్మికయుంచెదవో అదియే ఒక దేవుడు. మరి ఈ రోజు ఎవరు లేద ఏది నీ దేవుడు?**

## బైబిల్ అన్వేషణ (కొనసాగింపు)

**అభ్యాసం 3 :** ఆదికాండం 1-2 అధ్యాయాలలో ఉన్న సృష్టిని గూర్చిన అతి ప్రాముఖ్యమైన వృత్తాంతమును చదువుము. సృష్టిని గూర్చిన నీ సొంత అవగాహననుక్లుప్తంగా వ్రాయుము.

**అభ్యాసం 4:** తండ్రియైన దేవుడు నీపట్ల శ్రద్ధ కలిగియున్నాడు. వ్యక్తిగత అవసరతలు మరియు సమస్యలను గూర్చినటువంటి బైబిల్ లేఖనాలు క్రింద ఇవ్వబడినాయి. వాటిని నీ బైబిల్‌లో గుర్తించి, అండర్‌లైన్ చేయుము, మరియు వాటిని నీ పుస్తకంలో వ్రాసుకొనుము.

| | |
|---|---|
| సమాధానం: | యోహాను 14:27 |
| స్వస్థత: | నిర్గమ 15:26, మత్తయి 8:17, 1 పేతురు 2:24 |
| ఆహారం మరియు నిలువనీడ: | మత్తయి 6:25-33 |
| క్షమాపణ: | 1 యోహాను 1:9 |
| భయం: | యెషయా 41:10 |
| సంతోషం: | యెషయా 61:3 |
| ఒంటరితనం: | మత్తయి 28:20 |
| బలం: | రోమా 8:11 |

**మంచిది!**

ఇంతవరకు మనం నేర్చుకొన్నదానిని వాస్తవ జీవితంలో ఆచరణలో పెట్టవలసిన సమయమిది.

## కార్యాచరణ సమయం



**విశ్వాసం క్రియలో ప్రత్యక్షమగును (యాకోబు 2:17)**

ప్రతి పాఠంలో మనం నేర్చుకొన్న దానిని ప్రయోగాత్మకంగా ఆచరణలో పెడదాం. ఎందు కంటే నీవు విశ్వాసమును గూర్చి కేవలం చదివి, మాట్లాడి లేక ఆలోచించి దాన్ని ఎన్నడూ ఆచరణలో పెట్టకపోతే నీ విశ్వాసం పని చేయదు.



- **స్తుతి పాఠశాల**

**దేవుని స్తుతించుట మరియు ఆయనకు కృతజ్ఞత చెల్లించుట అతి ప్రాముఖ్యమైనది.**

**ఇప్పుడు, ఆయనను ఎలా స్తుతించాలో నెర్చుకో!**

✔ నీ పుస్తకాల్ని మరియు నీ పనిని ఒక ప్రక్కన పెట్టు.

✔ నీకు వీలైతే లేచి నిలబడు **లేదా**, దేవుని ముందు భయభక్తులతో **మోకరిల్లు.**

✔ మనస్సును **దేవునిపై** లగ్నం చేసి నీ కండ్లు మూసుకో, ఈ విధంగా చెప్పుట ఆరంభించు: దేవా, ..... దీన్నిబట్టి నీకు కృతజ్ఞతలు". ఆయన నీ పట్ల చేసిన ప్రతి అద్భుత కార్యాన్ని బట్టి ఆయనకు నీ సొంత మాటలతో కృతజ్ఞతలు చెల్లించు..

✔ నీవు కావాలంటే కీర్తన 63లో చెప్పబడిన మాటలను ఉపయోగించు:

*దేవా, నా దేవుడవు నీవే, వేకువనే నిన్ను వెదుకుదును.*
*నా ప్రాణము నీ కొరకు తృష్ణగొనియున్నది.*
*నా శరీరం కృశించుచున్నది.*
*(ఈ మాటలను నీ బైబిల్‌లో కనుగొనగలవు. తరువాత నీవు కీర్తన 23, 91, 150 మొదలగు వాటిని కూడా ఉపయోగించవచ్చు)*

---

రోజుకు కనీసం ఒక్కసారైనా దేవున్ని ఈ విధంగా హృదయపూర్వకంగా అర్థవంతంగా స్తుతించు. దేవుడు ఏమై ఉన్నాడో దాన్ని నీవు స్తుతిస్తూ దినచర్యను ప్రారంభించడం ఎంతో ఉత్తమం. నీ జీవితకాలమంతా ఇలా దేవున్ని ఆరాధించడం ఎంతో శ్రేయస్కరం.

రేపే నీ **అలారాన్ని** ఒక **15 నిమిషాలు ముందుగా** సెట్ **చేసుకొని** ఆ సమయాన్ని ప్రభువు తోగడుపు. **ఆయన** నిన్నెన్నడూ నిరాశపర్చడు.

**కలిసి ఆయనను ఆరాధించు!**

ఇతర విశ్వాసులతో కలిసి దేవున్ని ఆరాధించుటకు ప్రయత్నించుట ప్రారంభించు. ప్రతి దినం ఆ విధంగా చేయి. అలా చేయుట నీ జీవితాన్ని మార్చివేస్తుంది. (అపొ కా 2:46,47)

## కంఠస్థ సమయం:

### దేవుని వాక్యాన్ని కంఠస్థం చేసి నోటితో పలుకు

ప్రతి పాఠం చివరన కంఠత చేయవలసిన వాక్యాలు ఉంటాయి. వాటిని ఒక పేపరుపై వ్రాసికొని ప్రతి దినం పలుమార్లు వాటిని చదువు. బస్‌లో ఉన్నప్పుడు, పని (ఉద్యోగ) విరామ సమయంలో మరియు కుటుంబంతో కలిసి భోజన సమయంలో ఈ విధంగా చేయవచ్చును.

**"'యెహోవా దయాళుడు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఆయన కృప నిరంతరముండును."** ***(కీర్తన 136:1)***

**"మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానేమనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను." (1 యోహాను 4:10)**

# యేసు
# అద్భుతమైన రక్షకుడు

**ఈ పాఠం గూర్చి:**

జీవానికి ద్వారం లో రెండవ పాఠానికి స్వాగతం. దేవుడు బైబిల్ ద్వారా మీతో మాట్లాడుతున్నాడని మేము నమ్ముతున్నాం. ఇంకా ఆయన మీతో మాట్లాడడం తప్పక కొనసాగిస్తాడు! మీకు సహాయం చేయడానికి పరిశుద్ధాత్ముడు సిద్ధంగా ఉన్నాడు.

ఈనాటి పాఠ్యాంశం:

- నీవు తన బిడ్డవు కావాలని దేవుడు ఆశిస్తున్నాడు.
- పాపం నిన్ను దేవుని నుండి దూరం చేస్తుంది.
- నీవు యేసు ద్వారానే రక్షణ పొందగలవు.

## 1 నీవు తన బిడ్డవు కావాలని దేవుడు ఆశిస్తున్నాడు

### నీవు తన బిడ్డగా ఉండాలని దేవుడు నిజంగా ఆశిస్తున్నాడు!

1 తిమోతి 2:4 దేవుడు ఒక అద్భుతమైన తండ్రియైయున్నాడు. ఆయన ప్రతి స్త్రీని, పురుషుణ్ణి మరియు
ప్రకటన 20:15 చిన్న పిల్లలు సహితం తన వద్దకు వచ్చి రక్షించబడాలని ఆశిస్తున్నాడు. నీ పేరు జీవ
లూకా 10:20 గ్రంథంలో వ్రాసి నీకు నిత్యజీవం ఇవ్వాలని ఆయన కోరుకొంటున్నాడు. అలా జరిగినప్పుడు
యోహాను 11:25 ఒకవేళ నీవు మరణించిననూ రక్షించబడతావు. ఈనాటి పాఠం గురి ఏమిటీ అంటే దేవుడు నిన్ను అంగీకరించాడనీ నీ హృదయాంతరంగంలో స్పష్టంగా గ్రహించుటకు; అంతకు ముందు నీ జీవితాన్ని మార్చే కొన్ని బైబిల్ సత్యాలను మేము తప్పక వివరించాలి.

### దేవుడు నీ శత్రువునుండి నిన్ను రక్షించాలని ఆశిస్తున్నాడు

దేవునికి, నీకూ ఒక శత్రువు ఉన్నాడు. వాడెల్లప్పుడూ దేవునికి వ్యతిరేకి. వాడి పేరు సాతాను. వాని పేరుకు అపవాది అని కూడా అర్థం. నీవు ఒక స్వేచ్ఛ కలిగిన, సంతోష భరితమైన, స్థిరమైన దేవుని బిడ్డవు కాకుండా సాతాను ఎల్లప్పుడూ అడ్డగిస్తూ ఉంటాడు.
యోహాను 10:10 వాడు దొంగతనమును, హత్యనూ, నాశనాన్ని చేయుటకే వచ్చును. అయినా విచారించకు, సాతానును ఎలా నిరోధించాలో దేవునికి తెలుసు. యేసుప్రభువు ఇదివరకే సాతానును ఓడించి విజయం సాధించిపెట్టాడు. ఆయన నీకు నిత్యజీవం ఇవ్వడానికి వచ్చాడు. ఈ

## నీవు తన బిడ్డవు కావాలని దేవుడు ఆశిస్తున్నాడు (కొనసాగింపు)

నిత్యజీవం ప్రతి ఒక్కరికీ, నీకుకూడా ఆయన ఇస్తాడు. ఈ విషయం నీకు తేటగా అర్థమవ్వడానికి ముందుగా సాతాను ఏ విధంగా మానవ జాతిపై పట్టు సాధించాడో, తరువాత నీవు ఏ విధంగా వాడి అధికారంనుండి పూర్తిగా విడుదల పొందగలవో మేము వివరిస్తాం. ఈ పాఠాన్ని చివరివరకు పూర్తిగా చదువు. అప్పుడు దేవుడు నీ కొరకు ఎంత అద్భుతమైన పరిష్కారాన్ని కలిగియున్నాడో నీవు గ్రహిస్తావు.


## 2 ఆదియందు సమస్తమును పరిపూర్ణంగా దోషరహితంగా ఉండేది

ఆది 1:26,27
ఆది 1:31
(ఆది 1,2 అధ్యాయాలు పూర్తిగా చదవండి)

ఆదియందు పాపమనేదే లేదు. దేవుడు ఆదాము, హవ్వలనబడే పురుషుని, స్త్రీని సృష్టించాడు. ఆయన చేసిన సమస్తమైన వాటిలో ఆది మానవులే అత్యున్నతులు. ఆయన సమస్త సృష్టిని చూడగా అది చాలా మంచిదిగా నుండెను!

ఆయన ఆదాం, హవ్వలకు సంపూర్ణమైన స్వేచ్ఛ ఇచ్చాడు. వారికి ఆయన ఒక అద్భుత ప్రపంచాన్నే ఇచ్చాడు. వారి ప్రతి అవసరతను తీర్చే సమస్త సృష్టిని వారి ముందు పెట్టాడు. వారు ఆనందం, ఆరోగ్యం మరియు నివసించడానికి అనిర్వచనీయమైన అద్భుత ప్రదేశాన్ని కలిగియున్నారు. వారు ఆస్వాదించి అనుభవించుటకు సమస్త ఫల వృక్షాలతో నిండిన ఒక తోటను దేవుడు వారికిచ్చాడు. ఇక అన్నిటికంటే శ్రేష్ఠమైన విషయ మేమంటే, వారు సాక్షాత్తూ దేవునితోనే ఒక గాఢమైన స్థిరమైన సహవాసాన్ని కలిగియున్నారు. ఆదాం, హవ్వలు దేవుని పిల్లలు మరియు ఆయన స్నేహితులే! దేవుడు వారితో కలిసి చల్ల పూటను తోటలో షికారు కూడా చేసేవాడని బైబిల్ చెబుతుంది. ఒక్క క్షణం ఆగి దేవునితో కలిసి ఒక సుందరమైన తోటలో షికారు చేయడాన్ని ఉహించుకోండి!

## 3 మంచి మరియు చెడు చేయుటకు స్వేచ్ఛ



ద్వితీ 30:19

ఆది 2:8

ఆది 2:17

దేవుడు ఒక అద్భుత తండ్రి. ఆయన తన బిడ్డలు స్వతంత్రులుగా ఉండాలని ఇష్టపడతాడు. కాబట్టి ఆయన తాను సృజించిన అన్నిటినీ, అంటే సకల ఫలభరితమైన వృక్షాలను మరియు సకల జలచరాలను వారికి అందుబాటులో ఉంచాడు. ఆయన సకల జంతుజాలాన్ని ఏలుటకు ఆయన చేసిన సృష్టిని అనుభవించుటకు అధికారాన్ని వారి కిచ్చాడు. అయితే ఒకే ఒక్క మినహా యింపు లేక నిషేదాన్ని విధించాడు. అదేమంటే- వారి మంచి చెడ్డల తెలివి నిచ్చు చెట్టును తాకరాదు. ఇది ఒక ప్రత్యేక మైన చెట్టు. ఒక వేళ వారు ఆ చెట్టు ఫలాన్ని తింటే వెనువెంటనే శాశ్వత మరణం

దాపురిస్తుంది. ఆ చెట్టు వారిని నాశనం చేస్తుందని దేవునికి తెలుసు కాబట్టి ఆయన వారిని కాపాడాలని ఆశించి ఈ హెచ్చరికను ఇచ్చాడు.

ఈ ఒకే ఒక్క సామాన్యమైన ఆజ్ఞమాత్రమే ఆనాడు ఉంది. నీకొక ఆజ్ఞ ఇవ్వబడినప్పుడు, నీవు దానికి విధేయుడవు కాచ్చు లేక అవిధేయుడవు కావచ్చు. దేనైనా ఎంచుకునే అవకాశం నీకుంది. సేచ్ఛాపూరితంగా నీవు ఎంపిక చేసుకోవచ్చు గాని నీవెన్నుకున్న దాని యొక్క పర్యవసానాలను మాత్రం నీవు అనుభవించాల్సి ఉంటుంది. ఇక ఇప్పుడు ఈ కథలో విషాద అంశం మొదలయ్యింది.


## 4 వారు పాపం చేయునట్లుగా సాతాను వారిని మోసపుచ్చింది

ఆది 3:1-6 సాతాను ఒక సర్పం రూపంలో ప్రవేశించింది. వాడు తన అవకాశాన్ని జారవిడుచుకోకుండా చూసుకున్నాడు. ఆదాం, హవ్వలను మోసపుచ్చగలిగితే, వారు దేవునికి విరుద్ధంగా తిరుగుబాటు చేస్తారు! దేవుడు చెప్పిన దాని గురించి వాడు వారితో అబద్ధాలు చెప్పాడు. ఆ చెట్టు ఫలం తిన్నట్లయితే వారు దేవునివలె అవుతారని నమ్మబలికాడు. వాడు అబద్ధాలతో వారిని పూర్తిగా బుద్ధిహీనుల్ని చేశాడు. అయితే వాడు చెబుతున్న చెడుకార్యంపట్ల వారికి కూడా అంతరంగంలో వాంఛ పుట్టుకొచ్చింది.


సరిగ్గా దేనినైతే దేవుడు నివారింపగోరాడు. ఆదాం, హవ్వలు తమ కొరకు దేవుడు చేసిన వాటన్నిటిని మరియు చెప్పిన వాటన్నిటినీ మరచి పోవడానికే ఎంచుకున్నారు. తమ అద్భుత తండ్రి మరియు స్నేహితుడు అయిన దేవుని మాటకు లోబడడానికీ నమ్మడానికీ
యాకోబు 1:14 బదులు సాతాను మాటకే లోబడ్డారు. వారి దుష్ట ఆశ వారిని దేవునికి దూరంగా ఈడ్చుకు పోయింది. వారు ఆధ్యాత్మిక శాశ్వత మరణం పొందుట దేవునికెంతమాత్రం ఇష్టం లేదు. కాబట్టి వారు జీవవృక్షఫలాలను భుజించకుండా వారిని నిరోధించాడు. పాపంలో పడడం ఒక వాస్తవమైనది మరియు అది ఒక మహా విపత్తు.

## 5 దేవునికి దూరమగుట

వెనువెంటనే ఆదాం, హవ్వలు ఏదేను వనంలోని అద్భుతమైన వాటన్నిటినీ వదలిపెట్టి వెళ్ళాల్సివచ్చింది. అన్నిటికంటే దురదృష్టకరమైనది వారికి ఎంత మాత్రం దేవునితో సహవాసం కలిగిలేకుండా దేవుని నుండి వేరైపోయారు. మరణం ప్రవేశించింది; వారి భౌతిక మరణం ద్వారా కాదు, వారిలో ఉన్న దేవుని జీవం మరణించడం ద్వారా. అది వెలుగును ఆర్పివేసినట్లే సంభవించింది. సాతాను పథకం
యాకోబు 1:15 నెరవేరింది. "దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును".



## దేవునికి దూరమగుట (కొనసాగింపు)




మనందరం ఆయన వెలుగు రాజ్యంలోనికి ప్రవేశించాలని దేవుడు కోరుతున్నాడు.

కొలస్సీ 1:13,14

ఎఫెసీ 2:1,2

రెండు పరస్పర వ్యతిరేక రాజ్యాలు ఉన్నాయి. దేవునిది మరియు సాతానుది. ఆదాము హవ్వలు దేవుని నుండి దూరపర్చబడ్డారు కాబట్టి ఇప్పుడు వారు చీకటి రాజ్యానికి చెందినవారు. "మీ అపరాధములచేతను పాపములచేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడ బ్రతికించెను. మీరు వాటిని చేయుచూ, వాయుమండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, ప్రపంచ ధర్మము చప్పున మునుపు నడుచుకొంటిరి." అని బైబిల్ చెపుతుంది.

ఆది 4.1-12

ఆదాం, హవ్వల అపురూపమైన జీవితం ఒక్కసారిగా మారిపోయింది. బ్రతకడం కోసం పనిచేయడం ఒక పెద్ద పోరాటం అయ్యింది. ఆహారం సంపాదించుకోవటం కష్టసాధ్యమైంది. మరణం ఏలుబడి చేయడం ఆరంభమైంది. హవ్వ మొదటి పుత్రుడు తన సొంత తమ్ముణ్ణి అసూయచేత చంపాడు. వెనువెంటనే మానవుని సకల ఆలోచనలు, తలంపులన్నీ చెడిపోయాయి. వారు లైంగిక పాపములు చేయడం మొదలుపెట్టారు. మరియు వారు అహంభావంతో నిండిపోయారు. పాపంఅంటురోగం వలె వ్యాపించడం ఆరంభమైంది.

## 6 నీవు - నేను పాపం చేశాం

రోమా 3:23

అప్పటి నుండి ఆదాం సంతానం అంటే మనమంతా పాపం చేస్తున్నాం. బైబిల్ ఈ విషయాన్ని తేటగా ప్రకటిస్తుంది "ఏ భేదమును లేదు, అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు." నీ అంతరంగంలో నీవు దీనిని అనుభవిస్తున్నావు. నీవు
ఇంతకుముందే ఎరుగుదువు. ఎందుకంటే అందరూ అంటే అర్థం ప్రతి పురుషుడు, ప్రతి స్త్రీ మరియు ప్రతి బిడ్డా. దేవుడు మనల్ని ఆ స్థితిలోనే వదిలిపెడ్తే ఆదాం, హవ్వలవలె నిత్య మరణానికి లోనైఉండేవాళ్ళం. అయితే దేవుడు ఎంతో మంచివాడు! సాతానుది ఎప్పటికీ పైచేయి కానేకాదు. మానవజాతిపట్ల దేవునికి ఒక విముక్తి పథకం ఉంది. యేసే ఆ పైచేయి.

## 7 యేసు - సంపూర్ణ పరిష్కారం!


దేవుడిప్పుడేమి చేస్తాడు? ఆయన తన బిడ్డలను మరియు స్నేహితుల్ని పోగొట్టుకున్నాడు; ఆదాం, హవ్వలు దేవుని్న విడిచిపెట్టి వెళ్ళిపోయారు. అంతేకాదు, వారు సమస్త మానవాళిపై చీకటి అధికారం క్రిందకు తీసుకువచ్చారు. ఇప్పుడు వారు తమ సొంత శక్తిచేత విడిపించుకోలేరని దేవునికి తెలుసు. మరియు వారు పాపం చేశారు కనుక వారిపై సాతానుకు పూర్తిపట్టు ఉందని ఆయనకు తెలుసు.

## ఒకే ఒక మార్గం!

మానవులను నిత్య మరణం నుండి విడిపించుటకు ఒకే ఒక్క దారి ఉంది. ఎవరైనా 'ఒకరు' సమర్థుడు వారి పాపాన్ని తనపై వేసికొని వారిని విడుదల చేయాలి. ఆ పని చేయగలవాడొక్కడే; దేవుని సొంత కుమారుడు యేసుక్రీస్తే!

యోహాను 3:16

**"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవం పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."**



దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నీ, నా బదులు సిలువపై మరణించాడు.

దేవునికి స్తోత్రం కలుగును గాక! దేవుడు తన ఒక్కగానొక్క కుమారుడ్ణి అనుగ్రహించి చరిత్రను మార్చివేశాడు. యేసుక్రీస్తు ద్వారా దేవునితో సహవాసం కలిగి ఉండడం మనకు సాధ్యమైంది.

## రక్షణ

యేసుక్రీస్తు ద్వారా దేవుడు చేసిన దానిని రక్షణ అంటారు యేసు నిరపరాధి, కాని ఆయన నీ స్థానంలో భయంకరమైన మరణాన్ని పొందాడు.

2 కొరింతు 5:21

యేసు ఏ పాపం చేయలేదు కాని నీ పాపాలను ఆయన తనపై వేసుకున్నాడు.

1 పేతురు 2:24

యేసుకు ఏ రోగం లేదు, కానీ నీ రోగాలన్నిటినీ ఆయన తనపై వేసుకొన్నాడు.

యేసుక్రీస్తు నీ స్థానంలో మరణించాడు. నిన్ను చీకటి అధికారంనుండి విముక్తుణ్ణి చేయడానికి, చీకటిరాజ్యంలో నుండి ఆశ్చర్యకర తన వెలుగు రాజ్యంలోనికి తీసుకు వచ్చుటకు ఆయన మరణించాడు. యేసుప్రభువు ఈ భూమిపై జీవించినకాలంలో ఆయన వెళ్ళిన ప్రతి స్థలమందు భయం చేత, అపవిత్రంతో మరియు రోగాలతో ప్రజలందరినీ పీడిస్తున్న దురాత్మలను వెళ్ళగొట్టెను. (మత్తయి 8:15,16)

యేసుక్రీస్తు ఈనాటికీ మార్పు లేనివాడుగా ఉన్నాడు. నీవు ఒకవేళ దురాత్మచేత బంధింపబడియుంటే, ఆయన ఇప్పుడు నిన్ను విడిపించగలడు. "యేసూ, నాకు సహాయం చేయి!" అని ప్రార్థించు. నిన్ను వదిలి పొమ్మని సాతానును ఈ విధంగా ఆజ్ఞాపించు: "ఓ సాతానా! నన్ను వదలిపొమ్మని యేసు నామంలో ఆజ్ఞాపిస్తున్నాను. యేసు రక్తం ద్వారా లభించే సంరక్షణను నేను సొంతం చేసుకొంటున్నాను". ఇప్పుడు దేవుడిచ్చిన విజయానికై ఆయనకు కృతజ్ఞత చెల్లించు.

యేసు మరణించినప్పుడు ఆదాం పాపం ద్వారా నీకు సంక్రమించిన ఈ క్రింది వాటన్నిటినీ నిన్ను విముక్తుణ్ణి చేసాడు:

యెషయా 53 వ అధ్యాయం చదువు)

- పాపం
- రోగం
- దురాత్మలు
- నిన్ను బంధించే ప్రతి ఒక్కటీ.

## బైబిల్ అన్వేషణ

**ఈ క్రింద నీవు చేయవలసినవి కొన్ని ఉన్నాయి. దేవుని వాక్యాన్ని బాగా అర్థం చేసికోనుటకు అవి నీకు సహాయం చేస్తాయి.**



**అభ్యాసం 1: పాపం అంటే ఏమిటి?**
దేవునికి అవిధేయత చూపడమే పాపం. ఏది తప్పో, ఏది ఒప్పో అనేది దేవుడు పది ఆజ్ఞలలో చెప్పాడు (నిర్గమ 20:3-17). వాటిలో ఒక్కొక్కటి నీకు ఎలా అన్వయించ బడతాయో ఒక్కొక్క ఆజ్ఞ క్రింద యివ్వబడిన ఖాళీల్లో వ్రాయి.

నిర్గమ 20:3 "నేను  తప్ప వేరొక వుడు నీకు ఉండకూడదు."

---

నిర్గమ 20:4 "పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్ళయందేగాని యుండు దేని రూపమునయినను విగ్రహము నయినను నీవుచేసికోనకూడదు వాటికి సాగిలపడకూడదు, వాటిని పూజింపకూడదు."

---

నిర్గమ 20:7 "నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు. యెహోవా తన నామమును వ్యర్థముగా నుచ్చరింపు వానిని నిర్దోశిగా ఎంచడు."
*(అంటే తగినంత గౌరవభయభక్తులు లేకుండా ఆయన నామాన్ని ఉపయోగించరాదు)*

---

నిర్గమ 20:8-10 "విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకోనుము. ఆరు దినములు నీవు కష్టపడి నీ పని అంతయు చేయవలెను. ఏడవ దినము నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతి దినము. దానిలో ఏ పనియు చేయకూడదు."
*(గమనిక: విశ్వాసులు ప్రపంచవ్యాప్తంగా ఆదివారాన్న దేవుని ఆరాధించుటకును మరియు విశ్రాంతికి ఒక ప్రత్యేక దినంగా ఎంచి ఆచరిస్తారు).*

---

నిర్గమ 20:12 (ఎఫెసి 6:2,3) "నీ దేవుడైన యెహోవా నీకనుగ్రహించు దేశములో నీవు దీర్ఘయిష్మంతుడవగునట్లు నీ తండ్రిని తల్లిని సన్మానించుము."

---

నిర్గమ 20:13 (మత్తయి 5:22) "నరహత్య చేయకూడదు."

---

నిర్గమ 20:14 (మత్తయి 5:28) “వ్యభిచరింపకూడదు.”

---

నిర్గమ 20:15 (ఎఫెసి 4:28) “దొంగిలింపకూడదు.”

---

నిర్గమ 20:16 (యాకోబు 4:11; కొలస్సీ 3:9) “నీ పొరుగువానిమీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు.”

---

నిర్గమ 20:17 (లూకా 12:15) “నీ పొరుగువాని యిల్లు ఆశింపకూడదు. నీ పొరుగువాని భార్యనైనను అతని దాసునైనను దాసినైనను అతని ఎద్దునైనను అతని గాడిదనైనను పొరుగువాని దేనినైనను ఆశింపకూడదు.”

---

**అభ్యాసం 2: పాపం యొక్క మూలం**
పైన చెప్పినవే కాక ఇంకా ఇతర పాపాలు కలవు కాని, సకలపాప కార్యాలకీ ఒక మూలం ఉంది. ఏమిటా మూలం?
యోహాను 16:9 చూడండి.

---

కాబట్టి ఒక వ్యక్తి పాపంనుండి విముక్తి పొందాలంటే అతడు మొదట యేసుక్రీస్తుపై విశ్వాసముంచాలి.

**అభ్యాసం 3: ఎవరు పాపి?**
రోమా 3:23 చదివి నీ జవాబును వ్రాయుము.

---

**అభ్యాసం 4: పాప ఫలితం ఏమిటి?**
రోమా 6:23 చదివి నీ జవాబును వ్రాయుము.

---

## బైబిల్ అన్వేషణ (కొనసాగింపు)

**అభ్యాసం 5: దేవుడు నీ పాపాల్ని క్షమిస్తాడు.**

యేసుక్రీస్తు ద్వారా నీకు పాపక్షమాపణ కలదు. దేవుని స్తోత్రం! క్రింద బైబిల్ వచనాలను చదివి అందులో రక్షణ, క్షమాపణ, పాపములు అను పదాల్ని అండర్‌లైన్ చేయి.

మత్తయి 1:21 (యేసు అను పేరుకు రక్షణ అని అర్థం)
"ఆమె యొక కుమారుని కనును. తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును, గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను."

మత్తయి 26:28
"ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకులకొరకు చిందింపబడుచున్న నిబంధనా రక్తము."

అపొ కా 10:43
"ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందునని ప్రవక్తలందరూ ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నారనెను."

అపొ కా 13:38
"కాబట్టి సహోదరులారా మీకు ఈయన ద్వారానే పాపక్షమాపణ ప్రచురమగుచున్నదనియు మీకు తెలియు గాక."

**అభ్యాసం 6: దేవుడు పాపాన్ని ద్వేషించును గాని పాపిని ప్రేమిస్తాడు.**

ఒక పాపి పశ్చాత్తాపపడినప్పుడు ఏమి జరుగుతుంది? లూకా 15:10 చూడుము.

**అభ్యాసం 7: నీవు రక్షింపబడునట్లు చేయవలసినదంతా యేసుక్రీస్తు నీ కొరకు చేసాడు.**

1 పేతురు 2:24 చదివి ఖాళీలను పూరించుము.

మనము ________________ విషయమై ________________________

నీతివిషయమై ________________ ఆయన తానే తన శరీరమందు మన

________________ మ్రానుమీద మోసికొనెను.

యోహాను 1:29 ఈ విధంగా చెబుతుంది: మరునాడు యోహాను యేసు తనయొద్దకు రాగా చూచి ఇదిగో లోక పాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల!

ఎందుచేత యేసు "దేవుని గొర్రెపిల్ల" అని పిలువబడ్డాడు?

______________________________________________

______________________________________________

యోహాను 3:16 చదివి ఈ క్రింద వ్రాయి
ఈ వచనాన్ని కంఠస్థం చేయండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________


______________________________________________



## కార్యాచరణ సమయం

### యేసు నీ కొరకు మరణించాడు - మరియు ఆయన నీ జీవితాన్ని మార్చగలడు

కొలస్సీ 1:14




చేయవలసిదంతా యేసు చేసేసాడు, ఆయన నీ కోసమే చేశాడు. నీవు ఆయనతో కలిసి జీవించునట్లుగా ఆయన నీవు రక్షించబడాలని కోరుతున్నాడు. నీ రక్షణ కొరకు చేయవలసినదంతా నూటికి నూరు శాతం యేసయ్య చేసి ముగించాడు.

వినుఁ! ఇప్పుడు దేవుడు నీకొక అద్భుతమైన వరం అందిస్తున్నాడు. నీవు దేవుని బిడ్డవు కాగలవు. నీవు ఒక వేళ ఇంతకు ముందు రక్షణ కొరకు ప్రార్థించి, దానిని పొందిన నిశ్చయతను ఎన్నడూ పొంద నట్లుయితే, నీవు ఆయన సొంత బిడ్డవని తెలిసికోవాలని దేవుడు ఆశిస్తున్నాడు. అదే సమయంలో ఆయన నిన్ను స్వస్థపర్చాలని కోరుతున్నాడు. నీ కొరకు దేవుడు నీ బ్రతుకు కాలమంతా ఎదురు చూస్తూనే ఉన్నాడు. నీవు ఆయన చెంతకు వచ్చినప్పుడు ఆయన నిన్ను వెయ్యి ప్రశ్నలడగడు! కాని, "నిజంగా నీవు ఈ వరాన్ని పొందాలని ఆశిస్తున్నావా?" ఆయన నీకొక అద్భుతమైన నూతన జీవితాన్ని ఇవ్వాలని ఆశిస్తున్నాడు - ఇప్పుడే!

లూకా 15:20

### దీన్ని చేయి

**• దేవునితో మాట్లాడు - ఆయన నీవు చెప్పేది వింటాడు**

నీవు ఆయనతో మాట్లాడినప్పుడు లేక బైబిల్ పరిభాషలో ప్రార్థించినప్పుడు వింటానని దేవుని వాక్యంలో వాగ్దానం చేశాడు.

మత్తయి 7:7,8

నీవు ప్రార్థించినప్పుడు ఆయన వింటాడు. ఆయన చేస్తానని వాగ్దానం చేసిన దానిని చేసి తీరుతాడు.

**• దేవుడు చెప్పేదానిని విను.**

అపొ కా 16:31 "ప్రభువైన యేసు నందు విశ్వాసముంచుము అప్పుడు నీవును నీ ఇంటి వారును రక్షణ పొందుదురనెను."

యోహాను 6:37 "తండ్రి నాకు అనుగ్రహించువారందరును నాయొద్ధకు వత్తురు.నా యొద్ధకు వచ్చువానిని నేనెంతమాత్రమును బయటికి త్రోసివేయను."

ప్రకటన 3:20 "ఇదిగో, నేను తలుపుయొద్ధ నిలుచుండి తట్టుచున్నాను. నిలుచుండి తట్టుతూ ఉన్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసినఎడల,నేను ఆతనియొద్ధకు వచ్చి ఆతనితో నేనును నాతోకూడ ఆతడును భోజనము చేయుదము."

నీవు దేవునిని ప్రార్థించు

## పాత జీవితం నుండి విడుదల

"తండ్రీ! నేను నీ దగ్గరికి వస్తున్నాను. చీకటి రాజ్యంలోనుండి వెలుగు రాజ్యంలోనికి నన్ను తీసుకొనివస్తానని వాగ్దానం చేసినందుకు కృతజ్ఞతలు.

నేను పాపినని తెలుసు. నేను దానికి విచారపడుతున్నాను, పశ్చాత్తాపపడుతున్నాను.

నా పాపాలను క్షమించు. నేను నా పాత జీవితాన్ని విడిచి నీతో కలిసి నూతన జీవితం లోనికి అడుగుపెడుతున్నాను.

దేవుడు జవాబిస్తాడు, అవును!!!

## దేవుడు జవాబిచ్చును

"మనము పాపము విషయమై చచ్చిన వారమై నీతివిషయమై జీవించునట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపములను మానుమీద మోసికొనెను." 1 పేతురు 2:24

"ఆధ్యాత్మికంగా మరణమై ఉన్నప్పుడు దేవుడు మిమ్ములను క్రీస్తుతో కూడా బ్రతికించాడు. మనకు ప్రతికూలమైన రుణపత్రంగా రాసి ఉన్నదానిని -... రద్దుచేసి పూర్తిగా తీసివేసి సిలువకు మేకులతో కొట్టి మన అతిక్రమక్రియలన్నీ క్షమించాడు."

కొలస్సీ 2:13-15

బిగ్గరగా చెప్పు!!!

## యేసును నీ ఏకైక ప్రభువుగా ఒప్పుకో

ఈ రోజు నుండి, నజరేయుడైన యేసుక్రీస్తు నా ఏకైక ప్రభువని ఒప్పుకొంటున్నాను.ఇతర దేవుళ్ళందరినీ నేను వదిలేస్తున్నాను. మరియు నా మిగిలిన జీవితకాలమంతా యేసునునా పూర్ణ హృదయంతో సేవించగోరుతున్నాను.

______________ ______________

సంతకం తేది

దేవుడు స్థిరపరచును, అవును!!!

## దేవుడు వాగ్దానమిస్తున్నాడు

"యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినఎడల, నీవు రక్షింపబడుదువు."

రోమా 10:9

"ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏనామమున రక్షణ పొందలేమనెను." అపొ కా 4:12

పొందు కొనుము!

## దేవుడు నీకిచ్చినవాటన్నిటి కొరకు ఆయనకు కృతజ్ఞత చెల్లించుట ఆరంభించు

- **నీవు రక్షించబడినావు**

చెప్పు: "నన్ను నా పాత పాప జీవితం నుండి రక్షించినందుకు ప్రభువా! నీకు వందనాలు!"

- **నీవు స్వస్థపర్చబడ్డావు**

నీవు రక్షించబడినపుడే యేసు నీ అధ్యాత్మిక రోగాలను తీసివేశాడు! "ఆయన పొందిన దెబ్బల మూలంగా మీకు ఆరోగ్యం కలిగింది." (1 పేతురు 2:24). నీ శరీరములో స్వస్థత నిచ్చినందుకు ఆయనకు కృతజ్ఞత చెప్పడం ప్రారంభించు.

చెప్పుము: ప్రభువైన యేసూ! నా రోగాలన్నిటినీ నీవు సిలువపై మోసావు, నీకు వందనాలు. రోగములన్నిటినుండి నేను స్వస్థతను పొందాను. దేవునికి స్తోత్రం!' (మత్తయి 8:17).

- **నీవు స్వతంత్రుడవయ్యావు**

"కుమారుడు మిమ్ములను స్వతంత్రులనుగా చేసినఎడల మీరు నిజముగా స్వతంత్రులైయుందురు." (యోహాను 8:36). చెప్పు: "ప్రతి బంధక శక్తినుండి నన్ను పూర్ణ స్వతంత్రుడను చేశావు, ప్రభువా నీకు వందనాలు. నేను నిజంగా స్వతంత్రుడను!".



## స్తుతి సమయం

**ఇప్పుడు దేవున్ని స్తుతించు.**
**ఆయన నీకిచ్చిన వాటన్నిటి కొరకు కృతజ్ఞతా వందనాలు తెలియచేయి.**

దేవా! నీవు నా కొరకు చేసిన వాటన్నిటికొరకు నిన్ను స్తుతిస్తున్నాను. వందనములు చెల్లిస్తున్నాను.
నీవు ఎంత మంచి దేవుడవు! నేను రక్షించబడినానని నాకిప్పుడు తెలిసింది.
ఒకవేళ నేను ఈ రాత్రి మరణిస్తే, నేను నీతోపాటు పరలోకంలో ఉంటానని నాకు తెలుసు!
అందుకై నీకు వందనాలు! దేవా స్తోత్రం!!
(ప్రేమను మరియు కృతజ్ఞతను చెల్లించే ఇంకా ఇతర మాటలను కనుగొనుటకు
దేవుడు నీకు సహాయం చేస్తాడు.
గుర్తుంచుకోండి: ప్రతి సమయం స్తుతి సమయమే!)

## కంఠత సమయం

**దేవుని వాక్యాన్ని కంఠత చేయి మరియు నోటితో పలుకు.**

కంఠత చేయడానికి ఈ వారపు బైబిల్ వచనం క్రింద ఇవ్వబడింది. దానిని బిగ్గరగా అనేక పర్యాయాలు చదువు. ఈ పాఠంలోని మరి రెండు బైబిల్ వచనాలను ఎన్నుకొని వాటిని కూడా కంఠత చేయి.

**కాగా ఎవడైనను (నీ పేరు వ్రాసికొనుము ______________________________)**
**క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి. పాతవి గతించెను,**
**ఇదిగో క్రొత్తవాయెను." (2 కొరింతు 5:17).**

# నీవు పరిశుద్ధాత్మతో నింపబడగలవు!

**ఈ పాఠం గురించి:**

“ఆత్మపూర్ణులై యుండుడి.” (ఎఫెసీ 5:18) అని బైబిల్ బోధిస్తుంది. అంటే యేసుక్రీస్తు యొక్క ప్రతి అనుచరునికి పరిశుద్ధాత్మ అవసరమని దీని భావం. నీవు పరిశుద్ధాత్మను కలిగినప్పుడు నీవు దేవుని శక్తిని కలిగి నీ జీవితం మార్పు చెందుతుంది.

ఈ రోజు పాఠ్యాంశాలు:

- **పరిశుద్ధాత్మ ఎవరు?**
- **ఎందుకు నీకు పరిశుద్ధాత్మ అవసరం?**
- **పరిశుద్ధాత్మతో నింపబడుట ఎలా?**



## 1 పరిశుద్ధాత్మ ఎవరు?

దేవునికి స్తోత్రం! నీవు ఇప్పుడు రక్షింపబడిఉన్నావు! విశ్వాసం ద్వారా నీవు యేసుక్రీస్తును అంగీకరించావు. జీవితంలో నీవు చేయవలసిన అతి ప్రాముఖ్యమైన నిర్ణయం ఇది. (నీవు రక్షింపబడ్డావనే విషయం నీకు సందేహంగా ఉంటే 2వ పాఠాన్ని మరోసారి పునరావలోకనం చేయి).

నీవు యేసును అంగీకరించినప్పుడు, అకస్మాత్తుగా నీవు గొప్ప అనుభూతిని పొంద నప్పటికీ నీలో ఒక అద్భుత మహత్కార్యం జరిగింది. నీ జీవితకాలంలో క్రీస్తులో నీవు కలిగియున్న దీన్ని స్పష్టంగా గుర్తిస్తావు. నేడు నీవు పరిశుద్ధాత్మ అపూర్వ లోకంలోకి ప్రవేశించావు. ఇదెలా సాధ్యమైంది అంటే నీవు యేసుక్రీస్తును అంగీకరించి, ఆయన్ని నీ జీవితానికి ప్రభువుగా చేసికొన్నావు కాబట్టి.

### పరిశుద్ధాత్ముడు దేవుడై యున్నాడు - మరియు ఆయన నీలో పని చేస్తాడు!

2 కొరింథు 3:16-18 పరిశుద్ధాత్ముడు దేవుడై యున్నాడు, ఆయన నీ జీవితంలో ఒక ప్రాముఖ్యమైన పాత్ర వహిస్తాడు.


మత్తయి 28:19 మొదటి మూడు పాఠాల్లో త్రిత్వమైన దేవుని గూర్చి అనగా, తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు మరియు పరిశుద్ధాత్మ దేవుని గూర్చి నేర్చుకొంటున్నావు. అయితే

## పరిశుద్ధాత్మ ఎవరు? (కొనసాగింపు)

దేవునితో జీవించడం అనేది కేవలం ఆయన్ని గురించి తెలిసికొనుట కంటే ఎంతో గొప్ప విషయం. పరిశుద్ధాత్మ దేవుడు నీవు దేవునితో కలిసి వుండుటకు, ఆయనతో అతి సన్నిహితంగా మెలగడానికి సహాయం చేస్తాడు. ఆయన ఇప్పటికీ నీలో అద్భుతకార్యాలు చేస్తున్నాడు. నిన్ను యేసుప్రభువు చెంతకు నడిపించింది ఆయనే; ఆయన సహాయం లేకుండా నీ స్వశక్తితో నీవెన్నటికీ యేసులో ఉన్న పరిపూర్ణ దైవత్వాన్ని గుర్తించి నీ ప్రభువుగా ఒప్పుకోలేవు, అంగీకరించలేవు.

యేసును వెంబడించడమనేది ఏదో ఒక మేధోసంబంధమైన నిర్ణయాల పరంపర కాదు గాని అది ఒక ఆత్మసంబంధమైన జీవనశైలి, నడవడిక!

**పాత నిబంధన మనకు పరిశుద్ధాత్మను వాగ్దానం చేస్తున్నది.**




| | |
|---|---|
| *సృష్టి:* | ఆది 1:2 |
| *యోసేపు:* | ఆది 41:38 |
| *70 మంది పెద్దలు:* | సంఖ్యా 11:25 |
| *న్యాయాధిపతులు:* | న్యాయాధి 6:34 |
| *రాజైన దావీదు:* | 1 సమూ 16:13 |
| *ఎలీషా:* | 2 రాజులు 2:15,16 |
| *ప్రవక్తల ప్రవచనాలు:* | యెషయా 44:3; యెహెజ్కేలు 36:26,27; జెకర్యా 4:6 |
| *పెరుగుతున్న భవిష్యదర్శనం:* | మార్కు 1:7,8 |

ఆది 1:2 ఆదినుండి ప్రారంభిద్దాం! సృష్టి జరిగినప్పుడు త్రిత్వంలో పరిశుద్ధాత్ముడు ఉన్నాడు.
దేవుడు బలమైన మహత్కార్యాలు చేసినప్పుడెల్లా పరిశుద్ధాత్ముడు తండ్రికుమారులతో
సంఖ్యా 11:25 ఉన్నాడు. ఇశ్రాయేలీయుల నాయకులలోను మరియు ప్రవక్తలలోను ఆయన ఉండి కార్యం
యెహె 2:2 చేశాడు. కాని కొన్ని వందల సంవత్సరాలు ప్రవక్తలు ఇంకామెరుగైన దానిని గూర్చి పలికారు.
**పరిశుద్ధాత్ముడు సర్వజనులమీద కుమ్మరించబడతాడని వారు ప్రవచించారు.** సర్వజను
యోవేలు 2:28,29 లంటే పురుషులు మరియు స్త్రీలు చివరికి బాలురు మరియు బాలికలు. పరిశుద్ధాత్ముడు
యెహె 36:26,27 వచ్చి మనహృదయాలను మార్చి నిష్కపటమైన దైవ ప్రేమ, విశ్వాసాలతో మరియు ఆత్మ
బలంతో మనలను నింపును. ఆహా! ఇవన్నియు మనకు దేవుని వాగ్దానాలై యున్నవి.
పరిశుద్ధాత్మ వీటన్నిటినీ యేసు ద్వారా యేసు వలన నెరవేర్చాడు.

## పరిశుద్ధాత్మ నాలో నివసిస్తున్నాడు

అందరూ పరిశుద్ధాత్మతో నిండినవారైయుండిరి. ఈ వాగ్దానం మీ కోసం, మీ సంతానం కోసం, దూరంగా ఉన్న వారందరి కోసం-మరియు మన ప్రభువైన దేవుడు పిలిచేవారందరికోసం."

అపొ కా 2:4, 39

ప్రభు ఆత్మ ఎక్కడ ఉన్నాడో అక్కడ స్వేచ్ఛ ఉంటుంది.

2 కొరింతు 3:17

ఈ ఆశాభావం మనకు ఆశాభంగం కలిగించదు. ఎందుకంటే, మనకు ప్రసాదించబడిన పవిత్రాత్మ ద్వారా మన హృదయాలలో దేవుని ప్రేమను కుమ్మరించడం జరిగింది.

రోమా 5:5

దేవుని ఆత్మ ఫలమైతే ప్రేమ, ఆనందం, శాంతి, సహనం, దయ, మంచితనం, విశ్వసనీయత, సాత్వికం, ఇంద్రియ నిగ్రహం.

గలతీ 5:22


యెహోవా యందు ఆనందం మీకు బలం

నెహెమ్యా 8:10

Scripture quotations are from
The Holy Bible, Telugu-O.V.,
© The Bible Society of India. All rights reserved

---

**"ఆత్మ, జీవమైయున్న మాటలు"**
అనే శీర్షికలతో వున్న ఈ జంట పేపరును పుస్తకం నుండి వేరుచేసి ఇక్కడ చూపిన విధంగా మడచిఉంచుకో.




Copyright © 2013 Victura & FL Media
All rights reserved
www.biblekeys.org





# ఆత్మ, జీవమైయున్న మాటలు

**నీ జీవితాన్ని మరియు పరిస్థితులను మార్చుటకై దేవుడు తన వాక్కును పంపిస్తాడు.**

"నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునై యున్నవి."

యోహాను 6:63

ఈ సత్యం శక్తివంతమైంది! దేవుని వాక్యం చీకటిని, నిరాశను పారద్రోలి, బాధ, బలహీనతల నుండి స్వస్థతనిస్తుంది. ఆయన వాక్యాన్ని విశ్వాసించుట ద్వారా నీ వ్యక్తిగతజీవితంలోనికి దేవుడు ప్రవేశించుటకు మార్గం ఏర్పడుతుంది. తద్వార ఆయన శక్తిగల వాక్యం నీ జీవితాన్ని, పరిస్థితులను మార్చుతుంది.

నీ జీవితానికి అన్వయించుకోవలసిన బైబిల్ వచనాలతో "**ఆత్మ, జీవమైయున్న మాటలు**" కూర్చబడింది. వ్యక్తిగతంగా మీకు సహాయపడుటకై మొదటి భాగంలో "నేను" లేదా "నా" అన్న మాటలు పొందుపరచబడ్డాయి. ఇలా అన్ని వచనాలను నీకు అన్వయించుకోవచ్చు. ***వాటిని కంఠస్థం చేయండి. ఆయన వాగ్దానాల వెనుక దేవుడున్నాడని విశ్వసించండి. ఆయనఏమైతే చెబుతాడో దాన్ని అక్షరాల చేస్తాడు!***

- దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడన్న నిశ్చయత నీకు కావలసినప్పుడు, మొదటి వాక్యంతో ప్రారంభించు! నేను దేవుని బిడ్డనని పిలవబడునట్లు తండ్రి నాకెట్టి ప్రేమను అనుగ్రహించాడో! నేను దేవునికే బిడ్డను! ఇదే నేనేమిటో!!
- బైబిల్ వాక్యాలను గట్టిగా చెప్పు, వాటి గూర్చి ఆలోచించు, అవి నీ హృదయంలోనికి స్థిరంగా నాటుకోనియ్యి.
- నీవు నడుస్తున్నప్పుడు, ప్రయాణం చేస్తున్నప్పుడు వాటిని గూర్చి ధ్యానం చేయి. నీ కుటుంబంతో వాటిని గూర్చి మాట్లాడు!
- అద్భుతమైన ఈ బైబిల్ వచనాలు త్వరలోనే నీ మనస్సులో నాటబడుతాయి. అంతేకాదు, మీ అవసరతలో అవి గుర్తుకువచ్చి బలపరుస్తాయి.

• నీవు ఆయనయందు విశ్వసించులాగున దేవుడే తన్నుతాను బయలుపరచుకుంటాడు. ఆయన వాక్యం నెరవేర్చబడునట్లు ఆయన చూస్తాడు.

యిర్మీయా 1:12

**దైవ వాక్యాన్ని స్వీకరించు!**
**అది నీ జీవితాన్నే మార్చేస్తుంది!!**

## దేవుడు దయాపూర్ణుడు, నన్ను ప్రేమిస్తున్నాడు.

మరియు దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమననుగ్రహించెనో చూడుడి, మనము దేవుని పిల్లలము.

1 యోహాను 3:1

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నసింపక నిత్యజీవం పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."

యోహాను 3:16

"శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను
ప్రేమింప్రేమించుచున్నాను.
గనుక విడువక నీయెడల కృప చూపుచున్నాడు."

యిర్మీయా 31:3

"నేను ఇంకా పాపినై ఉన్నప్పుడే క్రీస్తు నాకోసం చనిపోయాడు. ఇందులో దేవుడు తన ప్రేమను నాకు చూపుతున్నాడు."

రోమా 5:8

దేవుడు ప్రేమాస్వరూపియైయున్నాడు.

1 యోహాను 4:16

యెహోవా దయాదాక్షిణ్యములు గలవాడు ఆయన
దీర్ఘశాంతుడు, కృపాతిశయము గలవాడు.
యెహోవా అందరికీ ఉపకారి ఆయన కనికరములు
ఆయన సమస్త కార్యములమీదనున్నవి.

కీర్తన 145:8,9

మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తైనను లోతైనను సృష్టింపబడినమరి యేదైనను మన ప్రభువైన క్రీస్తు యేసు నందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను.

రోమా 8:38,39

"ప్రయాసపడి భారము మోసికొనుచున్న
సమస్త జనులారా నా యొద్దకురండి నేను
మీకు విశ్రాంతి కలుగచేతును.
నేను సాత్వికుడను దీనమనసుగలవాడను గనుక
మీమీద నా కాడి ఎత్తుకొని నా యొద్ద నేర్చుకొనుడి
అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును."

మత్తయి 11:28-30

యెహోవా కృప గలవాడు ఆయన వాత్సల్యత యెడతెగక నిలుచునది గనుక మనము నిర్మూలము కాకున్నవారము. అనుదినము ఆయనకు వాత్సల్యత కలుగుచున్నది నీవు ఎంతయినా నమ్మదగినవాడవు.

విలాప 3:22,23

"పర్వతములు తొలగిపోయినను మెట్టలు తత్తరిలినను
నా కృప నిన్ను విడచిపోదు."

యెషయా 54:10

## యెహోవా నా కాపరి

యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు.
పచ్చికగల చోట్లను ఆయన నన్నుపరుండచేయుచున్నాడు.
శాంతికరమైన జలములయొద్ద నన్ను నడిపించుచున్నాడు.
నా ప్రాణమునకు ఆయన సేద తీర్చుచున్నాడు.
తన నామమును బట్టి నీతి మార్గ ములలో నన్ను
నడిపించుచున్నాడు.
గాఢాంధ కారపు లోయలో నేను సంచరించినను
ఏ అపాయమునకు భయపడను.
నీవు నాకు తోడైయుందువు నీ దుడ్డు కర్రయు నీ
దండమును నన్నుఆదరించును.
నా శత్రువులయెదుట నీవు నాకు
భోజనముసిద్ధపరచుదువు.
నూనెతో నా తల అంటియున్నావు.
నా గిన్నెనిండి పొర్లుచున్నది.
నేను బ్రతుకు దినములన్నియు కృపా క్షేమములే
నావెంటవచ్చును.
చిరకాలము యెహోవా మందిరములో
నేను నివాసము చేసెదను.

కీర్తన 23

## యెహోవా నా ఆశ్రయం

మహోన్నతుని చాటున నివసించువాడే
సర్వశక్తుని నీడను విశ్రమించువాడు.
ఆయనే నాకు ఆశ్రయము నా కోట నేను నమ్మకొను
నా దేవుడని నేను యెహోవానుగూర్చి చెప్పుచున్నాను.

వేటగాని ఉరిలోనుండి ఆయన నిన్ను విడిపించును
నాశనకరమైన తెగులు రాకుండా నిన్ను రక్షించును
ఆయన తన రెక్కలతో నిన్ను కప్పును ఆయన
రెక్కలక్రింద నీకు ఆశ్రయము కలుగును
ఆయన సత్యము, కేడెమును డాలునై యున్నది.
రాత్రివేళ కలుగు భయమునకైనను పగటివేళ
ఎగురు బాణమునకైనను నీవు భయపడకుందువు.
నీ ప్రక్కను వేయిమంది పడినను నీ కుడిప్రక్కను పది
వేలమంది కూలినను అపాయము నీ యొద్దకురాదు.
నీవు కన్నులారా చూచుచుండగా భక్తిహీనులకు
ప్రతిఫలము కలుగును.
యెహోవా నీవే నా ఆశ్రయము అని నీవు మహోన్నతుడైన
దేవుని నీకు నివాసస్థలముగా చేసికొనియున్నావు.
నీకు అపాయమేమియు రాదు.
ఏ తెగులు నీ గుడారమును సమీపించు.
నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయస
నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును.
నీపాదములకు రాయి తగలకుండావారు నిన్ను తమ
చేతులమీద ఎత్తి పట్టుకుందురు.
నీవు సింహములను నాగు పాములను త్రొక్కెదవు,
కొదమసింహములను భుజంగములను అణగత్రొక్కెదవు.
సింహములను నాగు పాములను త్రొక్కెదవు,
కొదమసింహములను భుజంగములను అణగత్రొక్కెదవు.
అతడు సన్ను ప్రేమించుచున్నాడు గనుక
నేసతని తప్పించెదను,
అతడు నా నామమునెరిగిసవాడు గనుక
నేసతని గనపరచెదను,
అతడు నాకు మొర్ర పెట్టగా నేసతనికి ఉత్తరమిచ్చెదను.
శ్రమలో నేసతనికితోడై యుండెదను అతని విడిపించి
అతని గొప్ప చేసిదను దీర్ఘాయువుచేత అతనిని
తృప్తిపరచెదను నా రక్షణ అతనికి చూపించెదను.

కీర్తన 91

## నేను భయపడను

భయపడకుము నేను నీ దేవుడనైయున్నాను.
దిగులుపడకుము నేను నిన్ను బలపరచెదను
నీకు సహాయముచేయువాడను నేనే
నీతియను నా దక్షిణహస్తముచే నిన్ను ఆదుకొందును.

యెషయా 41:10

నీవు నీతిగల దానవై స్థాపింప బడుదువు నీవు
భయపడనక్కరలేదు, బాదించువారు నీకు దూరముగా
నుందురు. భీతి నీకు దూరముగా ఉండును అది నీ
దగ్గరకు రానే రాదు.

యెషయా 54:14

దేవుడు ప్రేమాస్వరూపియైయున్నాడు...
ప్రేమలో భయముండదు.

1 యోహాను 4:16-18

నా ప్రాణము దేవుని నమ్ముకొని మౌనముగా ఉన్నది.
ఆయనవలన నాకు రక్షణ కలుగును. ఆయనే నా ఆశ్రయ
దుర్గము ఆయనే నా రక్షణకర్త. ఎత్తయిన నా కోట ఆయనే,
నేను అంతగా కదిలింపబడను.

కీర్తన 62:1,2

## విశ్వాసం ద్వారా యేసుక్రీస్తులో నేను రక్షించబడ్డాను

ఆయన, మనుషులందరూ రక్షణపొంది సత్యమును
గూర్చిన అనుభవజ్ఞానము గలవారైయుండ వలెనని
యిచ్ఛయించుచున్నాడు.

1 తిమోతి 2:4

"ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని
ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి
ఏనామమున రక్షణ పొందలెమనెను."

అపొ కా 4:12

భయపడకుము నేను మొదటివాడను, కడపటివాడను,
జీవించువాడను మృతుడనైతిని గాని ఇదిగో,
యుగయుగములుసజీవుడనైయున్నాను.

ప్రకటన 1:17,18

కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన
సృష్టి. పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను.

2 కొరింతు 5:17

యేసు దేవుని కుమారుడని ఎవడుఒప్పుకొనునో, వానిలో
దేవుడు నిలిచియున్నాడు, వాడు దేవుని యందున్నాడు.
మనయెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగినవారమై
దానినమ్ముకొని యున్నాము. దేవుడు
ప్రేమస్వరూపియైయున్నాడు, ప్రేమయందు
నిలిచియుండువాడు దేవునియందు నిలిచియున్నాడు,
దేవుడు వాని యందు నిలిచియున్నాడు.

1 యోహాను 4:15,16

అయినను దేవుడు కరుణాసంపన్నుడైయుండి,
మనము మన అపరాధములచేత
చచ్చినవారమైయుండినప్పుడుసయితము మనయెడల
చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీస్తుతో కూడా
బ్రతికించెను, కృపచేత రక్షింపబడి యున్నారు.
క్రీస్తు యేసు నందు ఆయన మనకు చేసిన ఉపకారము
ద్వారా అత్యదికమైన తన కృపామహదైశ్వర్యమును...

ఎఫెసీ 2:4-6

కాబట్టి విశ్వాసమువలన మనము నీతిమంతులముగా తీర్చబడి,మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగి యుందము. మరియు ఆయన ద్వారా మనము విశ్వాసమువలన ఈ కృప యందు ప్రవేశము గలవారమై, అందులో నిలిచి యుండి, దేవుని మహిమను గూర్చిన ఆశాభావంతో ఎదురు చూస్తూ ఉత్సాహపడుతున్నాము.

రోమా 5:1,2

ఆయన మనలను అందకారసంబందమైన అధికారములో నుంచి విడిపించి తన ప్రియ కుమారుని రాజ్యంలోకి తెచ్చాడు.
ఆ కుమారుని యందు మనకు విముక్తి పాపక్షమాపణగలదు.

కొలస్సయి 1:13,14

తన సన్నిధిని పవిత్రులుగాను, నిర్దోషులుగాను, నిరపరాదులు గాను, నిలబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన శరీరమందు మరణముమలన మిమ్ములను సమాధానపరచెను.

కొలస్సయి 1:22

## యేసుక్రీస్తులో నేను దీవించబడినాను

తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనతీయక మనందరి కోసంఆయనను అప్పగించినవాడు ఆయనతోపాటు అన్నిటినీ మనకు ఎందుకు అనుగ్రహింపడు?

రోమా 8:32

కుమారుడు మిమ్ములను స్వతంత్రులనుగా చేసినఎడల మీరు నిజముగా స్వతంత్రులైయుందురు.

యోహాను 8:36

నన్ను బలపరుస్తూ ఉన్న క్రీస్తు ద్వారా అన్నిటినీ చేయగలను.

ఫిలిప్పీ 4:13

మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క తండ్రీయగుదేవుడు స్తుతింపబడును గాక! ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మసంబందమైన ప్రతిఆశీర్వాదమును మనకనుగ్రహించెను.

ఎఫెసు 1:3

కాగా దేవుడు తన  ఐశ్వర్యముచొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతిఅక్కరలను తీర్చును. మన తండ్రి అయిన దేవునికి యుగయుగములకు మహిమ కలుగును గాక! ఆమేన్.

ఫిలిప్పి 4:19

మీరుమన ప్రభువైన యేసు క్రీస్తు కృపను ఎరుగుదురు గదా? ఆయన ధనవంతుడైయుండియు మీరు తన దరిద్రంవలన ధనవంతులు కావలెనని, మీకోసం దరిద్రుడు అయ్యాడు.

2 కొరింతు 8:9

"చిన్న మందా, భయంతో ఉండకు, తన రాజ్యాన్ని మీకు ఇవ్వడం మీ తండ్రికి ఇష్టం."

లూకా 12:32

"పునరుత్దానమును జీవమును నేనే నాయందువిశ్వాసముంచు ప్రతివాడును చనిపోయినను జీవిస్తాడు."

యోహాను 11:25

దేవుని వాగ్దానాలన్నీ ఆయనలో "అవును" అనేదే ఉంది. ఆయనలో తథాస్తు అనేదే ఉంది. అలా మా ద్వారా దేవునికి మహిమ కలుగుతున్నది.

2 కొరింతు 1:20

అందుచేత మీతో అంటున్నాను, మీరు ప్రార్థనలో వేటిని అడుగుతారో అవి దొరుకుతాయని నమ్మండి.  అప్పుడు అవన్నీ మీకు దొరుకుతాయి.

మార్కు 11:24

ఇదిగో వినండి, పాములనూ తేళ్ళనూ మీ పాదాల క్రింద త్రొక్కడానికి శత్రు బలమంతటి మీదా మీకు అధికారం ఇచ్చాను. ఏదీ మీకు హాని చేయదు.

లూకా 10:19

చిన్న పిల్లలారా, మీరు దేవునికి చెందేవారు, లోకంలో ఉన్నవాడికంటే మీలో ఉన్నవాడు అధికుడు గనుక మీరు ఆ కపట ప్రవక్తలను జయించారు.

1 యోహాను 4:4

అయితే వారు గొర్రెపిల్ల రక్తాన్ని బట్టీ తాము చెపుతున్న సాక్ష్యాన్ని బట్టీ వాణ్ణి ఓడించారు. మరణంవరకూ తమ ప్రాణాలమీద వారికి ప్రీతి లేకపోయింది.

ప్రకటన 12:11

యెషయాప్రవక్త ద్వారా దేవుడు చెప్పినది నెరవేరేలా ఆ విధంగా జరిగింది. ఏమిటంటే, ఆయన మన బలహీనతలను తన మీదికి తీసుకున్నాడు; మన రోగాలను భరించాడు.

మత్తయి 8:17

మనము పాపము విషయమై చచ్చిన వారమై నీతివిషయమై జీవించునట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపములను మానుమీద మోసికొనెను.

1 పేతురు 2:24

## యేసు ఈ లోకంలో ఉన్నప్పుడు పరిశుద్ధాత్మచేత నింపబడ్డాడు

లూకా 1:35 యేసు పరిశుద్ధాత్మద్వారా జన్మించాడు, మరియు పరిశుద్ధాత్మ చేత నింపబడి అభిషేకం
లూకా 4:1 పొందాడని బైబిల్ తేటగా చెపుతుంది. (దీని అర్థం ఏమంటే త్రియేక దేవునిలో ఉన్న
పరిశుద్ధాత్ముడు యేసుతో ఉండి యేసుతో కలిసి అనేక అద్భుత కార్యాలు చేసాడు). యేసు
అపొ కా 10:38 ఆత్మచేత నడిపించబడినట్లుగా నీవు నేను ఆత్మచేత నడిపించబడగలం.
1 యోహాను 4:17 మనమెన్నటికీ యేసుక్రీస్తు అంతటి వారం కాలేము, కారణం, ఆయన మహోన్నతుడైన
దేవుడు. కాని యేసు తనను వెంబడించేవారిని తనవలె ఉండమని కోరుతున్నాడు. ఆయన
యోహాను 14:12 చేసినటువంటి కార్యాలనే మనం చేస్తామని, అంతకంటే గొప్ప కార్యాలను కూడా మనం
చేస్తామని ఆయన వాగ్దానం చేశాడు. ఎలా? పరిశుద్ధాత్మ ద్వారా? ఇదెలా జరుగుతుందో ఈ
పాఠం నీకు బోధిస్తుంది.

### యేసు మరియు పరిశుద్ధాత్మ

| | | |
|---|---|---|
| యేసు జన్మం | • పరిశుద్ధాత్మ ద్వారా గర్భం ధరించబడెను | లూకా 1:35 |
| | • మరియ గర్భమున జన్మించెను | లూకా 2:7 |
| | • యేసు జ్ఞానమందును, వయస్సునందును ఇంచుమించు 30 సం॥లు ఎదిగెను. | |
| ఆత్మతోకూడిన పరిచర్య | • యేసు బాప్తిస్మము పొందెను మరియు పరిశుద్ధాత్మతో నింపబడెను | లూకా 3:21,22, 4:1 |
| | • పరిశుద్ధాత్మ శక్తితో 3 సం॥ల పరిచర్య | అపొ కా 10:38 |
| | • మనకు పరిశుద్ధాత్మను పంపుతాననే వాగ్దానం | యోహాను 16:7 |
| † | • యేసు మరణించెను, పునరుత్థానుడైనాడు | యోహాను 20, 21 అధ్యా |
| యేసు ఆత్మను అనుగ్రహించును | • యేసు ఆత్మను అనుగ్రహించును | అపొ కా 2 వ అధ్యా |

## మనకు పరిశుద్ధాత్మను ఇస్తానని యేసు వాగ్దానం చేశాడు

యోహాను 16:5-7 మనకు పరిశుద్ధాత్మను ఇస్తానని యేసు వాగ్దానం చేశాడు. యేసు తన శిష్యులతో
యోహాను 17:26 ప్రాముఖ్య విషయాన్ని చెప్పాడు: "నేను మీతో చెప్పేది సత్యమే - నేను వెళ్ళిపోవడం మీకు
మేలు. నేను వెళ్ళకపోతే ఆదరణకర్త మీ దగ్గరకు రాడు." ఆ పూర్వపు సంవత్సరాలలో
ఇస్రాయేలు దేశంలో యేసుతో కలిసి ఉండడం కంటే గొప్పది ఏదైనా ఉందా? కాని
పరిశుద్ధాత్మ ద్వారా తాను సదాకాలం మనలో నివశిస్తానని యేసు వాగ్దానం చేశాడు.
లూకా 24:49 యేసు తాను ఈ భూమి మీద జీవించిన చిట్టచివరి దినాలలో పరిశుద్ధాత్మను పంపుతా
యోహాను 14:16 నని వాగ్దానం చేశాడు: "నా తండ్రి వాగ్దానం మీమీదికి పంపబోతున్నాను. పైనుంచి బల
ప్రభావాలు మిమ్మలను ఆవరించేంతవరకు జెరుసలం నగరంలోనే ఉండి పోండి". తాను
వెళ్ళిపోయిన తరువాత యేసు తన అనుచరులు నెరవేర్చాలని ఆశించిన వాటన్నిటినీ
అపొ కా 1:4,5 చేయుటకు పరిశుద్ధాత్మ బలం (నింపబడటం) ఆవశ్యకమన్నది ఆయనకు తేటతెల్లం.
ముందుగానే ఆయన చెప్పాడు: "ఆయన వారితో సమావేశమై వారు జెరుసలం విడిచి వెళ్ళ
కూడదనీ తండ్రి వాగ్దానం చేసినదాని కోసం చూస్తూ ఉండాలనీ వారికి ఆజ్ఞాపించాడు."
ఆయన ఇంకనూ "కొన్ని రోజులలోగా మీరు పవిత్రాత్మలో బాప్తిసం పొందుతారు" అన్నాడు.



## 2 యేసు పరిశుద్ధాత్మతో బాప్తిస్మమిచ్చును

తన స్నేహితులలో ఆత్మ బలంగా పని చేయనట్లయితే వారిలో దేవుని శక్తి గాని దైవ
సంబంధమైన ప్రేమగాని ఉండవని యేసుకు తెలుసు. పరిశుద్ధాత్మ లేనట్లయితే అంటే
జెకర్యా 4:6 యేసును విశ్వసించనట్లయితే మానవుల కొరకైన దేవుని ప్రణాళికలేవీ ఎన్నడూ నెరవేరక
పోవును. నీ, నా విషయంలోనూ అలానే జరుగును. దేవుడు మనకొరకు నిర్దేశించిన జీవితం
జీవించాలి అంటే యేసుక్రీస్తును అంగీకరించడం ద్వారా మన హృదయంలోనికి వచ్చిన
యోహాను 16:7 పరిశుద్ధాత్మ ఆవస్యకం. ఆత్మను అనుగ్రహిస్తాను అనుటలో యేసు యొక్క భావమేమిటో
పరిశీలిద్దాం.

### 1. ఆత్మ నీ అంతరంగంలో నుండి నదీ ప్రవాహం వలె ప్రవహించును

యేసు ఎల్లప్పుడు పరిశుద్ధాత్మను గూర్చి దృఢంగా చెప్పేవాడు. ఎందుకంటే ప్రజలు
ఆయననుగూర్చి తెలుసుకోవాలని ప్రభువు ఆశించాడు. యెరూషలేము పట్టణం జన
సమూహాలతో కిక్కిరిసిపోయి ఉన్నప్పుడు యేసుక్రీస్తు నిలబడి పరిశుద్ధాత్మను గూర్చి
యోహాను 7:37-39 బిగ్గరగా ఇలా పలికాడు: “ఎవరైనా దప్పిగొంటే నా దగ్గరకు వచ్చి దప్పి తీర్చుకోవాలి. నా
మీద నమ్మకం ఉంచే వ్యక్తి అంతరంగంలో నుంచి జీవ జల నదులు పారుతాయి. ఇది
లేఖనాలు చెప్పిన ప్రకారమే.” తనయందు విశ్వసించు వారెవరైనను వారు జీవమునిచ్చే
పరిశుద్ధాత్మ శక్తిని అనుభవిస్తారు. యేసును అంగీకరించడం ద్వారా నీవు పొందిన
జెకర్యా 14:8 పరిశుద్ధాత్మ నీలోకి వచ్చినప్పుడు ఆ వ్యత్యాసాన్ని గుర్తిస్తావు. సాక్షాత్తు దేవుని జీవం
యెషయా 12:3 బలమైననదీ ప్రవాహం వలె నీలో నుండి ప్రవహిస్తుంది.

### అపొ కా 1:5 2. యేసు చెప్పెను: “మీరు పవిత్రాత్మలో బాప్తిసం పొందుతారు”

క్రొత్త నిబంధనలో అధిక భాగం గ్రీకు భాషలో వ్రాయబడింది. “బాప్తీస్మం పొందుట” అను
గ్రీకు మాటకు “ముంచుట”, “లోనికి మునుగుట”, “మునక” అను అర్థాలు కలవు. ఇంకా
“మునిగిపోవుట” అను అర్థం కూడా కలదు. నీవు పరిశుద్ధాత్మలో పూర్తిగా నిండిపోయి
ఉండాలని కోరుకొంటున్నాడు, అంటే దేవుని ఆత్మలో బ్రతుకుతూ ఆయన అధికారం క్రింద
నీ జీవిత ప్రతి కదలికా ఉండాలని అర్థం. అప్పుడు ఆయన నీలోను, వెలుపలను మరియు
నీ చుట్టూ ఉంటాడు. అది జరుగుతున్నప్పుడు జీవించేది నీవు కాదు యేసే నీయందు
జీవిస్తున్నట్లుగా నీజీవితంలో మహా గొప్ప మార్పును తీసుకువస్తుంది. యేసు స్నేహితులు
పరిశుద్ధాత్మలో ముంచ బడినప్పుడు ఆయన వారిలో తెచ్చిన ఆశ్చర్యకరమైనమార్పును
గమనించి చూడుము:

మత్తయి 26:69-75 • ఒకప్పుడు ఒట్టి పిరికివాడైన పేతురు ధైర్యశీలిగా యేసుకొరకు సాక్షి అయ్యాడు.
అపొ కా 2:14 నీవు కూడా అలా కాగలవు.
అపొ కా 2:2-4 • పామరులైన వారందరూ అకస్మాత్తుగా ఇతర భాషలలో మాట్లాడగల సమర్థులయ్యారు.
• ఆ మొదటి చిన్న విశ్వాసుల గుంపు వేగంగా వృద్ధి చెంది సంఘంగా మారింది; ప్రతి
అపొ కా 2:40, 41 దినం నూతన ఆత్మలు ప్రభువు కోసం సంపాదించబడ్డారు. నీవు కూడా ఇతరులను
అపొ కా 2:47, 6:7 ప్రభువు కొరకు సంపాదించగలవు!
అపొ కా 3:1-10 • యేసుకుగల స్వస్థపర్చేశక్తి ఇప్పుడు ఆయన అనుచరులందరిలోను ఉన్నది! అవసరం
అనుకుంటే అది నీ జీవితంలో కూడా ఉండగలదు!

- అన్నింటిలో అతి ప్రాముఖ్యమైన విషయమేమంటే, వేలకొలది విశ్వాసులు దేవుని
రోమా 5:5 ప్రేమలో జీవించడం ప్రారంభించారు. వారు తమకున్న ప్రతి దానిని ఒకరితో ఒకరు
అపొ కా 4:32-35 పంచుకున్నారు. ఆచరణాత్మకంగా ఒకరినొకరు సహాయం చేసుకున్నారు. పరిశుద్ధాత్ముడు నీ జీవితంలో కూడా ఇటువంటి ప్రేమను తీసుకొస్తాడు. ఆయన యేసునందు విశ్వాస ముంచిన ప్రతివానికి తండ్రిచేత వాగ్దానం చేయబడిన బహుమానమైయున్నాడు. ఆయన ఈ లోకంలో నీలో, ఇతరులలోనూ గొప్ప మార్పును తీసుకువస్తాడు!

## 3. పరిశుద్ధాత్మ శకం ప్రారంభమైంది

పరిశుద్ధాత్ముడు దిగివచ్చిన రోజు ప్రపంచ చరిత్రలో ఓ గొప్ప మలుపు. పూర్వం వందల సంవత్సరాలనుండి వాగ్దానం చేయబడుతున్నది ఇప్పుడు యేసుక్రీస్తు ద్వారా వాస్తవమైంది. ఒక నూతన శకం ఆరంభమైంది- అది పరిశుద్ధాత్మ యుగం. ఈనాటికి మనం ఆ
అపొ కా 2:2-4 యుగంలోనే జీవిస్తున్నాం. "హఠాత్తుగా బలమైన గాలి హోరుమని వీచే విధంగా ఒక ధ్వని ఆకాశం నుంచి వచ్చి వారు కూర్చుని ఉన్న ఇల్లంతా నింపివేసింది. **...వారందరూ పవిత్రాత్మతో నిండిపోయారు. ఆ ఆత్మ వారికి మాట్లాడే శక్తి ఇచ్చిన ప్రకారం ఇతర భాషలలో మాట్లాడడం మొదలుపెట్టారు.**" పరిశుద్ధాత్మ వీరిలో కలిగించిన ఈ మార్పు వలన యెరూషలేములో అనేకులు మార్పు చెందారు. పరిశుద్ధాత్మ ప్రేమ, శక్తి
అపొ కా 10:44-47 అడ్డగించనశక్యమైనది! ఈ విధమైన జీవితాలను మార్చే సంఘటనలు కొనసాగాయి. అవి యెరూషలేములో మాత్రమే కాక యెరూషలేముకు వెలుపలకూడా కొనసాగాయి. కొర్నేలి కుటుంబం, అతని స్నేహితులు, బంధువులు కూడా యేసుని విశ్వసించి, పరిశుద్ధాత్మలో బాప్తిసం పొందారు. పేతురు మరియు ఇతరులకు చేసినట్లే వారిపైకి కూడా యేసు పరిశుద్ధాత్మను పంపాడు. ప్రాంతం, జాతి, కులం అనే భేదం ఏమీలేకుండా అందరిలోనూ అలా జరుగడం కొనసాగుతుంది.

## 4. పరిశుద్ధాత్ముడు ఇప్పుడు అందుబాటులో ఉన్నాడు

పరిశుద్ధాత్ముడు దిగివచ్చిన ఆనాటినుండీ యేసు వాగ్దానం చేసిన రీతిగా ఆశకలిగి ఉన్నవారికి అన్ని కాలాల్లోనూ అందుబాటులోనే ఉంటున్నాడు.

ఒకవేళ నీవు దాహంగొని ఉంటే, నీవు త్రాగెదవు. ఒక వేళ నీవు దేవుని కొరకు తృష్ణగొని ఉంటే, ఆయనిచ్చే పరిశుద్ధాత్మను కూడా సద్వినియోగం చేసుకొనేలా అడుగు. యేసును నీవు స్వీకరించినప్పుడే ఆయన నీలోనికి వచ్చాడు. నీలో ఉన్న పరిశుద్ధాత్మకు అన్ని విషయాల్లో లోబడు. దేవుడు పక్షపాతం చూపడు. ఆయన అన్యజనులకు మరియు సమరయులవలె తృణీకరింపబడిన ప్రజలకు సహితం పరిశుద్ధాత్మను ఇచ్చి పేతురు సహ బోధకులను నిశ్చేష్టులను చేశాడు. ఈ వాగ్దానం నీతో నాతో కలిపి అందరికీ వర్తిస్తుంది.
అపొ కా 2:38-39 "పశ్చాత్తాపపడండి! పాపక్షమాపణగురించి మీలో ప్రతి ఒక్కరూ యేసు క్రీస్తు పేర బాప్తిసం పొందండి. అలా చేస్తే పవిత్రాత్మ అనే వరం మీరు పొందుతారు. ఈ వాగ్దానం మీ కోసం, మీ సంతానం కోసం, దూరంగా ఉన్న వారందరి కోసం - అంటే, మన ప్రభువైన దేవుడు
లూకా 11:12-13 పిలిచేవారందరికోసం." "**మీరు చెడ్డ వారు అయినా మీ పిల్లలకు మంచి వాటిని ఇవ్వాలన్న సంగతి తెలుసునే. అలాంటప్పుడు మీ పరమ తండ్రి తనను అడిగే వారికి మరి**
1 కొరింతు 2:12 **నిశ్చయంగా పవిత్రాత్మను ప్రసాదిస్తాడు గదా!**" అడుగు ప్రతివాడు పొందును! ఆ పవిత్రాత్మపూర్ణతను నీవు పొందగలవు. తండ్రియైన దేవుని నుండి ఎంత అద్భుత వాగ్దానం! మనపట్ల ఆయనకు గల ప్రేమకై దేవున్ని స్తుతించు!

## బైబిల్ అన్వేషణ *(కొనసాగింపు)*

### పరిశుద్ధాత్మ ఏ విధంగా ఉంటాడు?

యేసుప్రభువు తన శిష్యులతో గడిపిన చివరి గంటలు చాలా ప్రత్యేకమైనవి. ఆ సమయంలో ఆయన తన చిత్తాన్ని వారికి తెలియజేశాడు. ఆ చిత్తం నెరవేరాలంటే పరిశుద్ధాత్మ సహాయం ఎంతో అవసరం. ఆయన చిత్తం కేవలం ఆ మొదటి శిష్యులకే పరిమితం కాదు; అది నీ కొరకు, నా కొరకు కూడా. పరిశుద్ధాత్ముడు ఏ విధంగా ఉంటాడో యేసు మనకు యోహాను 14:15 - 16:16లో చెప్పాడు. ఆ వాక్య భాగాన్ని అధ్యయనం చేద్దాం.

✔ **మొదటిగా, యోహాను 14:15-16:16 వరకు చదివి, అందులో "ఆత్మ" మరియు "ఆదరణకర్త" అను పదాలను అండర్‌లైన్ చేయి. "ఆదరకర్త" అనునవి పరిశుద్ధాత్మకు మరోపేరు.**

✔ రెండవదిగా, పరిశుద్ధాత్మను గూర్చి యేసుచెప్పిన సంగతులను వరుసగా వ్రాయి.

- పరిశుద్ధాత్మను గూర్చి వివరించు మరియు ఆయన ఏమైయున్నాడో చెప్పు:

- పరిశుద్ధాత్ముడు ఏమి చేయునని యేసు చెప్పెనో, దానిని ఈ క్రింద వ్రాయి:

✔ మూడవదిగా ఈ క్రింది వచనాలను చదివి, పరిశుద్ధాత్ముడు శిష్యుల పైకి దిగివచ్చినప్పుడు ఏమి జరిగిందో క్రింద వ్రాయి.

అపొ కా 2:4

అపొ కా 2:17

అపొ కా 4:31,32

అపొ కా 5:32

అపొ కా 7:55

అపొ కా 8:29

అపొ కా 9:31

అపొ కా 10:44-46

అపొ కా 11:28

అపొ కా 13:52

అపొ కా 19:6



## 3 నీవు పరిశుద్ధాత్మచేత నింపబడవలసిన ఆవశ్యకత ఏమిటి?

ఎఫెసీ 5:18-20 "దేవుని ఆత్మతో నిండి ఉండండి." అని బైబిల్ చెబుతుంది. ఆది విశ్వాసులు అలానే ఆత్మతో నింపబడ్డారు. కాని మనము పరిశుద్ధాత్మ చేత నింపబడవలసిన ఆవశ్యకత ఏమిటి? మనల్ని మనము కొన్ని యథార్థమైన ప్రశ్నలను ప్రశ్నించుకోవాలి.

- **నేను పరిపూర్ణమైన, నిస్వార్థమైన ప్రేమతో ప్రేమించుచున్నానా?**

❑ అవును ❑ కాదు

ప్రేమ అనునది ఆత్మఫలమై యున్నది. మనందరమూ ఆయన ప్రేమతో నింపబడాలని
యోహాను 13:34 దేవుని ఆకాంక్ష. "మీరు ఒకరినొకరు ప్రేమతో చూచుకోవాలి. నేను మిమ్ములను ప్రేమతో చూచినట్టే మీరూ ఒకరినొకరు ప్రేమతో చూచుకోవాలి." అని యేసు చెప్పాడు. ఆయన మీకు సహాయం చేస్తాడు. ఇందుకు పరిశుద్ధాత్మయే పరిష్కార మార్గమని ఆయన
రోమా 5:5 చెబుతున్నాడు. "మనకు ప్రసాదించబడిన పవిత్రాత్మ ద్వారా మన హృదయాలలో దేవుని ప్రేమను కుమ్మరించడం జరిగింది." ప్రేమ ప్రవాహములు నీలో నుండి ప్రవహించును!
గలతీ 5:16-26 పౌలు దీనిని ఆత్మఫలంగా వర్ణిస్తున్నాడు.

- **నేను యేసును గూర్చి ధైర్యంగా సాక్ష్యమిస్తున్నానా?**

❑ అవును ❑ కాదు

నీ జవాబు "కాదు" అని అయితే, నిన్ను బలపర్చుటకు పరిశుద్ధాత్మను అనుమతించి నప్పుడు నీ పరిస్థితి మార్పుచెందుతుంది.

యేసును గూర్చి ఇతరులతో పంచుకొనుటకు పరిశుద్ధాత్ముడు నీకు ధైర్యాన్ని ఇస్తాడు.
అపొ కా 1:8 "పవిత్రాత్మ మిమ్ములను ఆవరించినప్పుడు మీరు బలప్రభావాలు పొందుతారు. ...భూమి కొనలవరకూ కూడా మీరు నాకు సాక్షులై ఉంటారు." అని యేసు చెప్పాడు. ఒక వేళ నీ జవాబు "అవును" అయినట్లైతే పరిశుద్ధాత్ముడు నీకు ఇంకా గొప్ప ధైర్యాన్ని, అంతకంతకు వృద్ధి అయ్యే ఆనందాన్ని, యేసుకొరకు ప్రజలను సంపాదించే శక్తిని అనుగ్రహిస్తాడు.

- **నేను బైబిల్‌ను మరియు నాకొరకైన దేవుని వాగ్దానాలను పూర్తిగా అర్థం చేసుకున్నానా?**

❑ అవును ❑ కాదు

బైబిల్‌ను మరియు దేవుని వాగ్దానాలన్నిటినీ అర్థం చేసికొనుటకు పరిశుద్ధాత్ముడు నీకు
1 కొరింథు 2:12 సహాయం చేస్తాడు. "దేవుడు మనకు ఉచితంగా ఇచ్చినవేవో తెలుసుకొనేలా మనం
ఎఫెసీ 1:17,18 పొందినది లౌకికాత్మ కాదు గాని దేవునినుంచి వచ్చిన ఆత్మే." జ్ఞాన ప్రకాశాలను, ప్రత్యక్షతను ఇచ్చు ఆత్మ నీ అంతరంగ పురుషుని మనోనేత్రాలు వెలిగేట్లు చేస్తాడు.

యేసుక్రీస్తును స్వీకరించిన నీపట్ల దేవుని ప్రణాళికలను, ఉద్దేశ్యాలను అర్థం చేసుకొనుటకు పరిశుద్ధాత్మదేవుడు సహాయంచేస్తాడు.

1 కొరింతు 12:7-11

- **పౌలు చెబుతున్న ఆత్మ వరాలను నీవు కలిగియున్నావా? ఆత్మవల్ల జ్ఞానవాక్కు, ఆత్మ ద్వారా తెలివైన మాట, ప్రవక్తగా మాట్లాడే సామర్థ్యం నీవు కలిగియున్నావా?**

❑ **అవును** ❑ **కాదు**

దేవుని ఆత్మ ప్రభావ ప్రత్యక్షత ప్రతి ఒక్కరికీ ఇవ్వడం జరుగుతుంది. వాటికొరకు ఆకలిగొ
1 కొరింతు 14:1
నియున్నవారికి దేవుడు తన చిత్తానుసారంగా వరాలను అనుగ్రహించువాడు. "ఆధ్యాత్మిక సామర్థ్యాలు కూడా మనసారా కోరండి" అని బైబిల్ చెబుతుంది. అవి నీకొరకే! అద్భుతాలు చేయడం, దైవసంబంధంగా వేరే భాషల్లో మాట్లాడ్డం వంటివి మాత్రమేకాక ఏ ఆధ్యాత్మిక సామర్థ్యమైనా సరే ఒక వ్యక్తిలో ఉంటే దేవుని ఆత్మ ఆ వ్యక్తిలో పని చేస్తున్నాడనేందుకు అది రుజువు.

**నీ జవాబులు ఏ విధంగా ఉన్నాయి?**

ఒక వేళ నీ జవాబుల్లో నాలుగు "కాదు" అయిననూ విచారపడకు! నీకొక పరిష్కార మున్నది. దేవుడు నీ "కాదు" అనే జవాబులను "అవును"గా మార్చుతాడు. ఆయన ఇచ్చే పరిష్కారం పరిశుద్ధాత్ముడే. ప్రతి రోజూ నన్ను పరిశుద్ధాత్మతో నింపుమని ఆత్మదేవున్ని కోరు. పరిశుద్ధాత్ముడు ఒక అద్భుత స్నేహితుడు. ఆయన నీకు సహాయకుడు మరియు ఆలోచన కర్త. నిన్ను సర్వసత్యంలోనికి నడిపిస్తాడు. ప్రతి దినం నీవు ఆయనను అనుమతించిన కొలదీ ఆయన నీ జీవితంను విప్లవాత్మకంగా మార్పును తీసుకు వస్తాడు. కాని మొదట నీవు పరిశుద్ధాత్మలో తప్పక బాప్తిస్మం పొందాలి. ఇది ఎలా జరుగుతుంది? ఇక ముందుకు చదువు!



## కార్యచరణ సమయం

**విశ్వాసం క్రియలలో బయల్పడుతుంది.**

యాకోబు 2:17 నీవు కేవలం చదివి, మాట్లాడి లేక యోచన చేసి ఎన్నడూ క్రియచేయకున్నట్లయితే నీ విశ్వాసం పనిచేయదు! ఈ పాఠంలో మేము దేవుడు నీకు వాగ్దానం చేసిన వాటిని పొందుకోవాలని హెచ్చరిస్తున్నాం.

పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందిన ఆదిమ సంఘం పొందిన ఆధ్యాత్మిక శక్తిని, జయకర
అపొ కా 2:4 జీవితాలను నీవూ అనుభవించగలవు. "వారందరూ పవిత్రాత్మతో నిండిపోయి దేవుని వాక్కు ధైర్యంతో చెప్పారు. నమ్మినవారంతా హృదయంలో, మనసులో ఏకంగా ఉన్నారు."

### 1. పరిశుద్ధాత్మ బాప్తిస్మం "అందరి" కొరకు

"అందరు" పరిశుద్ధాత్మతో నింపబడిరి అని వాక్యం చెపుతుంది. అక్కడ వివిధ సామాజిక పరిస్థితులలోనుండి వచ్చిన 120 మంది స్త్రీ పురుషులు ఉన్నారు. నీవు పరిశుద్ధాత్మను పొందుటకు ప్రత్యేకమైన అర్హత ఏమీ అక్కరలేదు. నీవు చేయవలసినదంతా యేసుక్రీస్తును ప్రభువని ఒప్పుకొనడమే!

### 2. "అందరునూ నింపబడిరి...."

**ఇప్పుడే దేవునికి ఈ విధంగా కృతజ్ఞత చెల్లించు. "తండ్రీ! నేను యేసును విశ్వసిస్తున్నాను, గనుక పరిశుద్ధాత్మను పొంది శక్తివంతునిగా జీవించుటకు నన్ను అర్హునిగా చేసినందుకు వందనాలు చెల్లిస్తున్నానని" చెప్పు.**

నీవు అడిగినప్పుడు పరిశుద్ధాత్మను సమృద్ధిగా పొందెదవు. నీవిక వేచియుండాల్సిన పని లేదు, ఎందుకంటే నీవు యేసుని సొంత రక్షకునిగా, ప్రభువుగా స్వీకరించినప్పుడే పవిత్రాత్మనీలోనికి వచ్చింది. నీవు ఒక నిర్ణయం తీసుకొనుట ద్వారా యేసును పొందావు
అపొ కా 19:6 గాని ఏదో ఒక అనుభూతి వలన కాదు. "యేసూ! నిన్ను నా రక్షకునిగా అంగీకరిస్తున్నాను" అని నీవు చెప్పావుగదా! మరి నీలో ఉన్న పరిశుద్ధాత్మతోకూడా 'నేను పరిశుద్ధాత్మతో నింపబడుటకు హృదయపూర్వకంగా అంగీకరిస్తున్నానని' చెప్పు, వెనువెంటనే నీలో ఉన్న పవిత్రాత్మజీవపు ఊట నీలోనుండి పొర్లిపారుతుంది. కొంతమంది ఒక శక్తివంతమైన సన్నిధిని ఒక్కసారిగా అనుభవిస్తారు కాని కొందరు అటువంటిదేమో అనుభవించరు. కాబట్టి అనుభూతులపై ఆధారపడవద్దు. కొన్ని సార్లు అవి నిజాలూ కావు. కాని దేవుని వాగ్దానాలను నమ్ము. నీవు తండ్రిని పరిశుద్ధాత్మతో నింపబడుటకు అడిగిన వెంటనే ఆయన
లూకా 11:13 అనుగ్రహిస్తాడు. నీ జీవితంలో పరిశుద్ధాత్మను చోటు ఇచ్చిన కొలదీ ఆయనతో నీవు నింపబడతావు. ఇక నీవు పరిశుద్ధాత్మ సన్నిధిని, ఆత్మసంబంధమైన క్రియా శక్తిని అనుభవించడం ఆరంభిస్తావు.

**ఇప్పుడే తండ్రిని ఈ విధంగా అడుగు "తండ్రీ! పరిశుద్ధాత్మతో నన్ను నింపుమని అడుగుతున్నాను. నేనిప్పుడే ఆయనను స్వీకరిస్తున్నాను. ఆమేన్"! ఇప్పుడు ఆయనకు కృతజ్ఞతలు చెప్పు.**

## 3. "ఆత్మ వారికి వాక్ శక్తిని అనుగ్రహించిన కొలది వారు అన్య భాషలతో మాట్లాడసాగిరి"

విశ్వాసులు క్రొత్త భాషలలో మాట్లాడతారని యేసు చెప్పెను, అదేవిధంగా అక్కడ జరిగింది. పరిశుద్ధాత్ముడు వారికి యింతకు ముందెన్నడుమాట్లాడని అన్య భాషలను అనుగ్రహించెను. అపొ కా 19:6 అపొస్తలుల కార్యాలలో క్రొత్త విశ్వాసులు పరిశుద్ధాత్మను పొందుకొని క్రొత్త భాషలలో 1 కొరింతు 14:1-5 మాట్లాడిరి, అదేవిధంగా ప్రవచించిరి.

### ✔ అన్య భాషలు అను వరము ప్రకృతిబిన్నమైనది

నీవు అన్య భాషలలో మాట్లాడునప్పుడు, నీలో ఉన్న పరిశుద్ధాత్మద్వారా నీవు నీ ఆత్మలో మాట్లాడుచున్నావు, అప్పుడు నీవు ఇతర భాషలలో మాట్లాడుచున్నావు, కాబట్టి నీవు నీ మనసుతో మాట్లాడడం లేదు గానీ ఆత్మతోనే మాట్లాడుచున్నావు, నీవు నీ భాషలో మాట్లాడుట 1 కొరింతు 14:13-17 ఆపి నీ ఆత్మతో దేవున్ని స్తుతించడం మొదలుపెట్టు. ఇది రేడియోను వింటునట్టుగా: రెండవ ప్రోగ్రాం వినడానికి మొదటి ప్రోగ్రాం ఆపివేయవలెను. అదేవిధంగా నీ భాషను మాట్లాడడం ఆపి అన్యభాషలతో ఆత్మలో మాట్లాడడం మొదలుపెట్టు!

### ✔ పరిశుద్ధాత్ముడు కాదు నీవు మాట్లాడు

నీవు ఎప్పుడైతే మాట్లాడుచు దేవుని స్తుతించడం మొదలుపెడతావో అప్పుడు పరిశుద్ధాత్ముడు అద్భుతంగా క్రొత్త మాటలను అనుగ్రహించును. మరోసారి వచనాన్ని అపొ కా 2:4 చూచినట్లయితే "వారు మాట్లాడసాగిరి" నీవు కూడా మాట్లాడడం మొదలుపెట్టాలి. నీ నోరు తెరిచి నీవు మాట్లాడడం మొదలుపెట్టనట్లయితే నీవు యేభాష మాట్లాడలేవు అన్యభాషల ను కూడా! నీ ఊపిరితిత్తులు గాలితో నింపుకొని నీ నోటి ద్వారా శబ్ధమవులాగున ఊపిరిని బయటికి వదిలినవుడు ఆత్మ నీకు మాటలను అనుగ్రహిస్తుంది. నీకు సులువుగా ఉన్న మాటలను నీవు మాట్లాడడం మొదలుపెట్టాలి.

### ✔ పరిశుద్ధాత్ముడు మాటలను అనుగ్రహిస్తాడు

మత్తయి 7:9-11 తప్పు మాటలు మాట్లాడుటకు భయపడకు, నీవు అడిగినట్లయితే తప్పక పరిశుద్ధాత్మనే కలిగిఉంటావు మరి యింకేమికాదు, మరియునీవు క్రొత్తగా పరలోక మాటలు మాట్లాడుతావు.

### ✔ ఇప్పుడే మొదలుపెట్టు!

నీ కళ్ళు మూసుకొని నీ చేతులు పైకెత్తి, క్రొత్తభాషలో దేవున్ని స్తుతించడం మొదలుపెట్టు అది తప్పక జరుగుతుంది! ఈ వరమును నీ యొద్ద నుండి దొంగిలించుటకు అపవాదికి చోటియ్యకుము, అపవాది అబద్ధికుడు అతడు నీతో చెప్పొచ్చు "ఇది నీవుగా చేసిందని" కానీ నీకు బాగా తెలుసు "దేవుడిచ్చు వాగ్ధానాలను ఆయన తప్పక నెరవేరుస్తాడని." ప్రతిదినం అన్యభాషలు మాట్లాడు దినానికి ఎన్నోసార్లు, ఆవిదంగా నీ జీవితాంతము. కొంతమంది నదీ ప్రవాహంవలె మొదలుపెడతారు కానీ మరికొంతమంది మామూలుగా మాట్లాడుతారు. యేది యేమైనప్పటికి అద్భుతం మొదలైంది.

### యేసుక్రీస్తునందు ప్రియమైన సహోదరుడా / సహోదరీ

పరిశుద్ధాత్మ అను వరమునకై దేవున్ని స్తుతించు! ఆయన నీ స్నేహితుడు మరియు ఆలోచనకర్త, ఆదరణకర్తగా ఉంటాడు. అన్ని సమయాలలో ప్రతి పరిస్థితులలో ఆయనపై ఆధారపడు. ఆయన నిన్ను దేవుని ప్రేమతోను, శక్తితోనూ నింపి; నీ జీవితాన్ని ఉత్తమమైన మార్గంలో నడిపిస్తాడు. నీవిప్పుడు పరిశుద్ధాత్మునితో ఒక అద్భుతమైన సహవాసంలోకి ప్రవేశించావు. ప్రతి రోజూ తండ్రిని ఆత్మతో నింపమని, నింపుతూనే ఉండమని అడుగు (ఎఫెసీ 5:18-20). ఇది కేవలం ప్రారంభం మాత్రమే కాని, ఎంత అద్భుత ప్రారంభం!

ఈ పాఠాన్ని మరొకసారి చదువు, నీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ రోజు నీవు పొందినది నీ జీవితాన్ని ప్రభావంతో సమూల మార్పును తీసుకువస్తుంది.

## కంఠత సమయం

ఈ క్రింది బైబిల్ వచనాలను ఒక పేపరుపై వ్రాసికొని; బస్సులోను, భోజన విరామసమయంలోనూ, కుటుంబంగా కలిసి భోజనం చేసే సమయంలోనూ, ఇలా రోజులో అనేక పర్యాయములు చదువు.

**"వారందరూ పవిత్రాత్మతో నిండిపోయారు. ఆ ఆత్మ వారికి మాట్లాడే శక్తి ఇచ్చిన ప్రకారం ఇతర భాషలలో మాట్లాడడం మొదలుపెట్టారు." *అపొ కా 2:4***

**"మనకు ప్రసాదించబడిన పవిత్రాత్మ ద్వారా మన హృదయాలలో దేవుని ప్రేమను కుమ్మరించడం జరిగింది." *రోమా 5:5***

# దేవుని వాక్యం సత్యం - అది నిన్ను స్వతంత్రునిగా చేస్తుంది!

**ఈ పాఠం గూర్చి:**

నిజ స్వాతంత్రం దేవుని మాట ప్రకారంగా జీవించుట ద్వారా లభిస్తుంది. దేవుని మాట అనగా బైబిల్. ఇది ఇప్పటికే నీలో పని చేస్తుంది. నిన్ను స్వతంత్రునిగా చేసే సత్యంను బైబిల్ నీకు చూపిస్తుంది. ఈ సత్యం నీ జీవితాన్ని మారుస్తుంది!

ఈ రోజు నీవు ఈ క్రిందివాటిని నేర్చుకొంటావు:

- **దేవుని వాక్యం అనగానేమి?**
- **అదెలా పనిచేస్తుంది?**
- **అది నిన్నెలా స్వతంత్రుని చేస్తుంది?**



## 1 దేవుని వాక్యం అనగానేమి?

దేవుని వాక్యం నీ జీవితంలో ఎన్నడూ జరిగించని ఉత్తమ కార్యాన్ని నీలో జరిగించింది- అది నీ రక్షణ. ఇవి దేవుని వాక్యం ద్వారానే జరిగాయి:

- నీవు యేసుని గూర్చిన వాక్యంను విన్నావు.
- నీవు వాక్యంలోనున్న వాగ్దానాన్ని స్వీకరించావు.
- నీవు ఆ వాక్య ప్రకారంగా పలికావు.
- దేవుడు ఖచ్చితంగా వాక్యంలో వ్రాయబడినట్లుగానే చేశాడు:

1 పేతురు 1:22-23 **"మీరు నాశనమయ్యే బీజంనుంచి కాదు గాని ఎన్నడూ నాశనం కానిదాని ద్వారానే, అంటే సజీవమైన శాశ్వతమైన దైవవాక్కు ద్వారానే కొత్త జన్మం పొందారు."**

యాకోబు 1:18 మీరు దేవుని సత్యవాక్కుద్వారా నూతన జన్మం పొందారని బైబిల్ చెబుతుంది. నిన్ను రక్షించడానికి దేవుడు ఇప్పటికే తన వాక్యాన్ని ఉపయోగించాడన్న విషయాన్ని గమనించావా? కాని, ఇది కేవలం ప్రారంభం మాత్రమే; నీ మిగిలిన జీవితాన్ని దేవుని వాక్యపు శక్తి వలన జీవిస్తావు.



## దేవుని వాక్యం అనగానేమి? (కొనసాగింపు)


### దేవుని వాక్యమే బైబిల్ - మరియు ఆ బైబిల్ సత్యమైంది

దేవుని వాక్యమనగా బైబిల్, అది నీవు పొందగలిగినది మరియు చదువగలిగినది. అది ఒక అద్భుత బహుమానం. యేసుకు తాను ఎల్లకాలం మనతోనే ఉండిపోలేనని తెలుసు గనుక
యోహాను 8:31 ఆయన ఒక పరిష్కారాన్ని చూపాడు: "మీరు నా వాక్కులో నిలిచి ఉంటే నాకు నిజమైన శిష్యులుగా ఉంటారు." అని చెప్పాడు. యేసు బోధలు బైబిల్‌నందు పొందగలం.

### దేవుడు తన జీవాన్ని బైబిల్‌లో నింపాడు

బైబిల్ ఒక సాధారణమైన పుస్తకం కాదు. పరిశుద్ధాత్ముడు తన ప్రవక్తల ద్వారా మాట్లాడాడు;
2 తిమోతి 3:16,17 వారు ఆయన తమకేమి చెప్పాడో దానినే వ్రాశారు. "బైబిలు లేఖనాలన్నీ దైవావేశంవల్ల కలిగినవి, దేవుని మనిషి సంసిద్ధుడై ప్రతి మంచి పనికి పూర్తిగా సమర్థుడై ఉండేలా చేసేవి. ఎలాగంటే ఉపదేశించడానికీ మందలించడానికీ తప్పులు సరిదిద్దడానికీ నీతిన్యాయాల విషయంలో క్రమశిక్షణ చేయడానికి అవి ప్రయోజనకరమైనవి."

క్రొత్త నిబంధన
27 పుస్తకాలు




పాత
నిబంధన
39 పుస్తకాలు

### బైబిల్ దేవుడు మనకిచ్చిన గ్రంథం

బైబిల్‌లో వ్రాయబడినదంతయు దేవుని మాటలు. చరిత్రంతటిలో దేవుడు బైబిల్ ద్వారా మనుష్యులతో మాట్లాడాడు. దేవుని శక్తివంతమైన, విముక్తి నిచ్చే సత్యం బైబిల్‌లో బయలు పరచ బడింది.నీవు దానిని చదువుటకు తెరచిన ప్రతిసారి నీకు బోధించి, సహాయం చేస్తుంది.

### బైబిల్‌లో ఏమేమి ఉన్నాయి?

బైబిల్లో పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన అను రెండు భాగాలున్నాయి. పాత నిబంధన యేసుప్రభువు జీవించిన కాలంలోనే వాడుకలోఉన్నది, క్రొత్త నిబంధన యేసుప్రభువు మరణం తరువాత వ్రాయబడింది. ఇది దేవుని సత్యంను యేసుక్రీస్తు మరియు ఆయన అపొస్తలుల బోధల ద్వారా వివరిస్తుంది. దీనిలో ప్రతిఒక్క పదం సత్యం.
హెబ్రీ 4:12 ఇది కేవలం సత్యం మాత్రమే కాదు కాని, అది దేవుని శక్తితో నింపబడింది. యేసు
మత్తయి 5:18 చెప్పాడు: "నేను ఖచ్చితంగా మీతో చెపుతున్నాను, ధర్మశాస్త్రమంతా నెరవేరేవరకు, భూమీ ఆకాశమూ నశించేవరకు, ధర్మశాస్త్రంలో ఉన్న పొల్లు గానీ అర సున్న గానీ ఏదీ నశించదు."

**మనం ఇంతవరకు నేర్చుకొన్న దాన్ని ఒకసారి సంక్షిప్తంగా చెప్పుకొందాం:**

యెషయా 40:8
- బైబిల్ దేవుని వాక్కు మరియు అది ఎన్నటికినీ మారదు.

యోహాను 8:31, 32
- యేసుతో దగ్గరగా జీవించడానికి బైబిల్ మూలమైయుంది.

## 2 యేసు దేవుని వాక్యమైయున్నాడు

బైబిల్ అనేది సాక్షాత్తు దేవుని వాక్కు, అది ఒక గ్రంథం కంటే గొప్పది. యేసు వాక్యమై
యోహాను 1:1 ఆది 1:2 యున్నాడు. దేవుడు లోకాన్ని సృష్టించినప్పుడు యేసు ఆయనతో కూడా ఉన్నాడు.

యేసు జన్మించినప్పుడు, దేవుని వాక్యం మానవ రూపంలో వాస్తవమైంది. యేసు
1 యోహాను 1:1 జీవవాక్యమైయున్నాడు. “ఆది నుంచి ఉన్న జీవ వాక్కును గురించి మేము విన్నదీ మా కండ్లతో చూచినదీ, పరిశీలనగా చూచి కనిపెట్టినదీ, మా చేతులు తాకినదీ మీకు ప్రకటిస్తున్నాం.”

### వాక్యం నీ గృహంలోనికి వస్తుంది

ఎప్పుడైతే నీవు దేవుని వాక్యంను నీ గృహంలోనికి, నీ స్కూల్ లోనికి లేక నీ ఉద్యోగంలోనికి రానిస్తావో అప్పుడు సాక్షాత్తు యేసే వస్తాడు. నీ జీవితంలోని ప్రతి అంశానికీ కావలసినది ఆయన దగ్గర ఉంది. యేసు దినమంతా నిన్ను అనుసరిస్తున్నట్లుగా ఊహించు! నీతో
కొలస్సీ 3:16 కూర్చున్నట్లు, నీతో కలిసి పనిచేస్తున్నట్లు, నీతో మాట్లాడుతున్నట్లు! వాక్యంతో నీ హృదయం మరియు మనస్సు నింపబడుతుండగా ఇది సాధ్యమౌతుంది. దేవుని వాక్యమైయున్న యేసు నీతో కలిసి నడుస్తాడు. ఎలా? జీవానిచ్చే యేసు మాటలు గల బైబిల్ ద్వారా!

### దేవుని వాక్యం ఆత్మయు మరియు జీవం కలిగి ఉంది

బైబిల్ ఒక మాటలతో కూడిన గ్రంథం కాదు. దీనిలోని మాటలు జీవం, అంటే దైవికమైన జీవంగలవై ఉన్నాయి. కాని నీవు బైబిల్‌ను తెరచి, దానిలోని సత్యాన్ని స్వీకరించాలి. అప్పుడు మాత్రమే సత్యం నీలో నివసింప నారంభించును. ఒకవేళ బైబిల్ నీ అలమారాలో ఉన్నట్లయితే, అది సత్యమైనప్పటికిని దానివలన నీకే ప్రయోజనం ఉండదు.

యోహాను 6:63 “మీతో నేను చెప్పే మాటలు ఆత్మ సంబంధమైనవి, జీవం ఇచ్చేవి.” అని యేసు చెప్పాడు. బైబిల్‌లోని మాటలు ఇతర మాటలన్నిటికంటే వ్యత్యాసమైనవి. అవి ఆత్మయై యున్నాయి. ఆ ఆత్మ సాక్షాత్తు దేవుడే. దీని భావమేమంటే, నీవు బైబిల్‌లోని వాక్యాలను స్వీకరించి నప్పుడు దేవుని ఆత్మ నిన్ను మార్చడం ప్రారంభిస్తాడు. దేవుని జీవం నీలోనికి వస్తుంది.

## 3 దేవుని వాక్యం నిన్ను మార్చడం ఆరంభిస్తుంది


దేవుని వాక్యంచేత తాకబడిన నీ జీవితం మార్పునొందడం ఆరంభిస్తుంది. ఒక వేళ నీవు రోగివైయుంటే, స్వస్థతను గూర్చి దేవుడేమి చెప్పాడో నీవు చదివినప్పుడు, వాక్యం
కీర్తన 107:20 ద్వారా నీకు స్వస్థత కలుగుతుంది. “ఆయన తన వాక్కును పంపి వారిని బాగుచేశాడు.” వాక్యానికి తప్ప మరిదేనికీ జీవితాన్ని మార్చే శక్తి లేదు. కాబట్టి బైబిల్‌ను చదువు, అందలి వాగ్దానాలను నోటితో పలుకు, వాటిని గూర్చి ముచ్చటించు, మరియు దేవుని వాక్య మందు నిలచియుండు.



## దేవుని వాక్యం నిన్ను మార్చడం ఆరంభిస్తుంది (కొనసాగింపు)

### దేవుని వాక్యం: ఒక స్థిరమైన పునాధి

ఈ లోకము గతించిపోయేది, దీనిలోని ప్రతిదీ కాలంతోపాటు మార్పుచెందుతుంది. సకల వస్తువాహనాలు, అభిప్రాయాలు, భావాలు, పద్ధతులు, చివరికి జ్ఞానం కూడా మార్పు చెందుతూ ఉంటాయి. ఏదైనా మార్పుకు లోనగును కాని "ఆకాశం, భూమి గతిస్తాయి గానీ నా మాటలు ఎన్నటికీ గతించవు" అని యేసు చెప్పాడు. (మత్తయి 24:35) కాబట్టి దేవుని వాక్యం నీవు నిలబడగల స్థిరమైన పునాధి. "నా పాదాలను బండమీద నిలబెట్టాడు, నా అడుగులు సుస్థిరం చేశాడు." (కీర్తన 40:2) దేవుడు తన వాగ్దానాలను నెరవేర్చువాడని నీవు తెలిసికోగలవు: "యెహోవా వాక్కు యథార్థం. ఆయన కార్యకలాపాలన్నిటిలోనూ నమ్మకంగా ఉన్నాడు." (కీర్తన 33:4; మత్తయి 7:7; యోహాను 15:7)




దేవుడు క్రియాశీలంగా వ్యవహరిస్తాడు కాబట్టి మనం కూడా అలాగేవ్యవహరిద్దాం. దేవుని వాక్యంలోనుండి నీ పరిస్థితికి తగిన వాగ్దానం నీవు పొందనట్లైతే, నీ మనస్సులో భావనలెలా ఉన్నాగానీ లేక మనుష్యులు ఏమి మాట్లాడినా గాని నీవు మాత్రం ఆ వాగ్దానంపై నిలబడ వచ్చు, ఆధారపడవచ్చు. దేవుని వాక్యం నీవు పాదాలు మోపి నిలబడిన నేలకంటే ఎంతో స్థిరమైంది. ఒక నాటికి ఈ నేల కనుమరుగై పోతుందిగాని, దేవుని వాక్యం ఎన్నటికీ నిలచి ఉంటుంది.

### దేవుని వాక్యంపై ఆధారపడుటకు ఉదాహరణలు:

దేవుని శక్తి నీ జీవితంలోనికి రానిమ్ము!

1 కొరింతు 1:18 "సిలువ సందేశం నశించిపోతున్న వారికి తెలివితక్కువ తనం గానీ రక్షణ పొందుతున్న మనకు అది దేవుని బలప్రభావాలు." అని అపొస్తలుడైన పౌలు చెప్పాడు. ఆహా! సిలువను గూర్చిన వార్త దేవుని శక్తితో నిండి ఉంది.

- నీవు దేవుని క్షమాపణ కొరకు వేడుకొన్నప్పటికిని ఒకవేళ నీవింకా దోషభావనతో నలిగిపోతూ, ఒకప్పుడు నీవు చేసిన పాపపు కార్యాలను మరువలేకుండా ఉన్నట్లయితే యేసు సిలువపై చేసిన కార్యాన్ని మరియు ఆయన చేసిన ప్రకటనను జ్ఞాపకం చేసికో. (1 యోహాను 1:9) **"మన పాపాలు మనం ఒప్పుకొంటే ఆయన మన పాపాలు క్షమించి అన్యాయమంతటి నుంచీ మనలను శుద్ధి చేస్తాడు. అందుకు ఆయన నమ్మతగినవాడూ న్యాయవంతుడూ."**
- ఒకవేళ నీవు ఒంటరితనంతో బాధపడుతూ, నన్ను పట్టించుకొనే వారెవరూ లేరని బాధపడుతున్నట్లయితే, సిలువపై జరిగిన దానిని జ్ఞాపకానికి తెచ్చుకో, (గలతీ 4:6-7) **"దేవుడు తన కుమారుని ఆత్మను నా హృదయంలోనికి పంపాడు మరియు నేను 'నా ప్రియమైన తండ్రీ' అని దేవుణ్ణి పిలువగలను, ఇక నేనెంత మాత్రం బానిసను కాను, నేను ఒక దేవుని బిడ్డను"** అని చెప్పుకొనుము.

- నీవు ఒకవేళ రోగివైయుండి దేవుని సహాయం అవసరమైతే, నీ స్వస్థత కోసం
1 పేతురు 2:24 యేసు సిలువపై చేసిన కార్యాన్ని జ్ఞాపకం చేసికో, **“ఆయన పొందిన గాయముల చేత నేను స్వస్థత నొందితిని”** అని చెప్పు.

పైన పౌలు చెప్పిన దాన్ని నీవు విన్నావు- సిలువను గూర్చిన వార్తయే దేవుని శక్తియై యున్నది! ఈ శక్తి, నీవు దేవుని వాగ్దానాలను స్వతంత్రించుకొని, నీ జీవితాన్ని ఆయన వాక్య ప్రకారంగా మలచుటకు ఆయన యందు నమ్మికయుంచినప్పుడు నీ జీవితంలోనికి వచ్చును.

## దేవుని వాక్యం నీకు మార్గనిర్దేశకం చేయును

తరచుగా మనకు మార్గం చూపడం అవసరం. ఒక్కోసారి మనమేది చేయాలి, ఎక్కడకు
కీర్తన 119:105 వెళ్ళాలి అని సతమతమౌతుంటాం. దేవుని వాక్యం నీ పాదాలకు దీపం మరియు నీ త్రోవకు కాంతియై ఉంది. జీవితంలోని ప్రతి దశకు కావలసినది బైబిల్ నందు కలదు. నీవు బైబిల్‌ను ఎంత ఎక్కువగా చదువుతావో అంత ఎక్కువ సహాయాన్ని, నడిపింపును నీవు పొందుతావు. ప్రేమ, శక్తితోకూడిన జీవితాన్ని ఆయన ఆశ్చర్యకర సన్నిధిలో ఎలా జీవించాలో తన వాక్యం ద్వారా దేవుడు నీకు బోధిస్తాడు.

## బైబిల్ అన్వేషణ

**అభ్యాసం 1: దేవుని వాక్యంను గూర్చి వర్ణించే కొన్ని వచనాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి. వాటిని చూచి, అవి ఏమి చెబుతున్నాయో క్రింద వ్రాయి:**

2 సమూ 22:31 ______________________________

______________________________

సామెత 30:5 ______________________________

______________________________

యోహాను 17:17 ______________________________

______________________________

హెబ్రూ 4:12 ______________________________

______________________________

ఫిలిప్పీ 2:16 ______________________________

______________________________

కీర్తన 119:103 ______________________________

______________________________

## బైబిల్ అన్వేషణ (కొనసాగింపు)

కీర్తన 119:130 ______________________________

______________________________

యోహాను 6:63 ______________________________

______________________________

**అభ్యాసం 2: దేవుడు నీలో మార్చవలసిన మూడు అంశాలు లేక నీ పరిస్థితులను మూడింటిని వ్రాయి:**

1. ______________________________

______________________________

2. ______________________________

______________________________

3. ______________________________

______________________________

**అభ్యాసం 3: ఇప్పుడు ఈ పాఠం చివర్లో ఉన్న "ఆత్మ మరియు జీవపు మాటలు" అను పట్టికను చదివి నీవు పైన వ్రాసిన మూడు అంశాలను తగిన బైబిల్ వచనాలను గుర్తించు. వాటిని ఈ క్రింద వ్రాసి, దేవుడు చెప్పిన వాటిని విశ్వసించు. వాగ్దానాలపై నిలబడు (ఆధారపడు)!**

1. ______________________________

______________________________

2. ______________________________

______________________________

3. ______________________________


______________________________

## కార్యాచరణ సమయం

దేవుని వాక్యం ఏ విధంగా నీ జీవితాన్ని, నీ గృహాన్ని ప్రభావితం చేయగలుగుతుంది? నీ మాటద్వారానే! నీవు విశ్వాసంతో దేవుని వాక్యాన్ని పలికినప్పుడు దేవుని శక్తి విడుదలవు తుంది. మరియు అద్భుతాలు జరుగుతాయి. కాబట్టి, దేవుని సత్యాన్నే పలకాలని నీకు నీవే జ్ఞాపకముంచు కొనినప్పుడు మరలా నీ జీవితమెన్నటికీ అదేవిధంగా గతంలోలా కొనసాగదు.

### 1. నీ గృహాన్ని వాక్యంతో నింపు

సామె 4:20-22 బైబిల్ వచనాలను నీ ఇంట్లో గోడలపై వ్రేలాడ తీయి. కంఠస్థ వాక్యాలను నీ పర్సులో ఉంచుకో. బుక్‌మార్క్‌గా వాటిని ఉపయోగించు. దేవుని వాక్యంలోని సత్యాలను నీకు
2 కొరింతు 5:17 నీవే జ్ఞాపకం చేసుకో. ఉదాహరణకు “నేను క్రీస్తులో
1 పేతురు 2:24 ఉంటే నూతన సృష్టిని”, యేసు పొందిన గాయాలవల్ల నేను స్వస్థత పొందాను” మొదలైనవి. నీవు ఎంత ఎక్కువగా దేవుని వాక్యాన్ని నీ హృదయంలో దాచుకుంటావో అంత ఎక్కువగా నీ విశ్వాసం వృద్ధి చెందుతుంది.






### 2. ‘ఆత్మయు, జీవమైయున్న మాటలు’ గల ఈ కరపత్రికను నీవు ఉపయోగించు

జీవానికి ద్వారం అనే ఈ పుస్తకం మధ్యభాగంలో ఉన్న ‘ఆత్మయు, జీవమైయున్న మాటలు’ గల ఈ చిన్న పేపరును పుస్తకం నుండి వేరు చేయి. ఈ చిన్న కరపత్రికను నీ బైబిల్లో, నీ జేబులో లేదా నీ బ్యాగ్‌లో పెట్టుకో. ఇది ప్రాథమిక సత్యాలతో కూడినది మరియుఎంతో శక్తివంతమైన వాక్యాలతో నిండి ఉన్నది.

**‘ఆత్మయు, జీవమైయున్న మాటలు’ అనే ఈ కరపత్రికను ఎలా ఉపయోగించాలి?**

1. పుస్తకం మధ్యలో నుండి ఈ కరపత్రికను వేరుచేసి, దానిమీద వ్రాయబడిన పేజీనంబర్ల ఆధారంగా ఆ పేపరును మడువు.
2. ఎప్పుడూ అది నీతోనే ఉండే విధంగా చూసుకో!
రోమా 10:9-10 3. నీకు సాధ్యమైతే ఆ బైబిల్ వచనాలను గట్టిగా చెప్పు. నీ నోటితో విశ్వాసంతో, ఒప్పుకోలుతో పలికే ఈ మాటలు నీ జీవితాన్ని మార్చుతుంది. అతి త్వరలోనే బైబిల్లో ఉన్న మిగిలిన భాగాలను నీవు హృదయపూర్వకంగా గ్రహిస్తావు. నీ జీవితంలో అవి ఎప్పుడు అవసరమో వాటిని పరిశుద్ధాత్మ దేవుడు వాటిని నీ ముందుకు తీసుకు వస్తాడు.



## కంఠస్థ సమయం

**దేవుని వాక్యంను కంఠస్థం చేసి, నీ నోటితో పలుకు**

ఈ బైబిల్ వచనాలను ఒక పేపర్‌పై వ్రాసి, బస్సులోను, విరామసమయంలోనూ, కుటుంబంతో కలపి భోజన సమయంలోను అనేక సార్లు ప్రతి రోజు చదువు.

**“యెహోవా వాక్కు యథార్థం. ఆయన కార్యకలాపాలన్నిటిలోనూ నమ్మకంగా ఉన్నాడు.”** *కీర్తన 33:4*

**“ఆకాశం, భూమి గతిస్తాయి గానీ నా మాటలు ఎన్నటికీ గతించవు.”** *మత్తయి 24:35*

# నీ నూతన జీవితం!

**ఈ పాఠం గూర్చి:**

యేసుక్రీస్తు నందలి విశ్వాసమనేది కేవలం వట్టిమాటలు కాదు; అది పూర్తిగా నూతనం మరియు వ్యత్యాసంతోకూడిన జీవితం. దేవుని ఆశ్చర్యకర శక్తి మరియు క్రీస్తు సువార్త ద్వారా లభించే ఆశీర్వాదాలు నీవౌతాయి. అవి నీవు మొదట విశ్వసించినప్పుడే కాదుగాని, దేవుడు నీకిచ్చిన నూతన జీవితాన్ని నీవు జీవిస్తుండగా అవి నీ సొంతమౌతాయి.

ఈ రోజు నీవు వీటిని నేర్చుకొనబోతున్నావు:

- **క్రీస్తునందు నీ నూతన జీవితం.**
- **అది నీ జీవితంలో సాకారం కావడానికి నీవు పాటించవలసిన నియమాలు.**

## నీ నూతన జీవితానికి ఐదు మూల స్థంభాలు

2 కొరింతు 5:17

కొలస్సయి 1:13

"కాబట్టి ఎవరైనా క్రీస్తులో ఉంటే ఆ వ్యక్తి కొత్త సృష్టి. పాతవి గతించాయి. ఇవిగో అన్నీ క్రొత్తవి అయ్యాయి." దేవునికి స్తోత్రం! ఇది నిజంగా సత్యం. నీవు యేసుక్రీస్తును అంగీకరించినప్పుడు, దేవుడు నిన్ను అంధకార రాజ్యములోనుండి యేసు వెలుగు రాజ్యంలోనికి తోడ్కొని వచ్చాడు.

ఒక వేళ నీవు ఆ విధంగా అనుభూతి పొందకున్నప్పటికీ, నీవిప్పుడు ఒక నూతన రాజ్యంలోనున్నావు. ఒక దేశపు పౌరసత్వంలోనుండి వేరొక దేశపు పౌరసత్వంలోనికి మారిన ఒక వ్యక్తిని ఊహించుకొను. అతడు నూతన పౌరసత్వ ప్రయోజనాలను అనుభవించడం ప్రారంభించేంత వరకూ ఏ విధమైన మార్పును అనుభవించక పోవచ్చును. అతడు నూతన పౌరసత్వ ప్రయోజనాలను అనుభవించడం ఆరంభించిన తరువాత మాత్రమే ఆ మార్పు స్పష్టంగా తెలుస్తుంది. నీ విషయంలో కూడా వాస్తవంగా అలానే జరుగుతుంది. ఈ పాఠంలో నీవు ఈ నూతన రాజ్యంలో ఎలా జీవించాలో నేర్చుకొంటావు. ఇప్పుడు ఐదు ప్రాముఖ్య సత్యాలైన బాప్తిస్మం, సహవాసం, బైబిల్ పఠనం, ప్రార్థన మరియు నీ విశ్వాసమును ఇతరులతో పంచుకొనుట అనువాటిని పరిశీలిద్దాం.

## 1 బాప్తిస్మం

అపొ కా 2:14-41

అపొ కా 2:37, 38

పేతురు పెంతెకొస్తు రోజున తన మొదటి సందేశాన్ని ప్రసంగించినప్పుడు ప్రజలు లోతుగా ఒప్పించబడి మార్పు చెందాలని ఆశించారు. ఆ ప్రసంగం ప్రజలలో పశ్చాత్తాపాన్ని మరియు విశ్వాసమును రేకెత్తించినందున వారు "మేమేమి చేయాలి" అని అడిగారు. ఇందుకు పేతురు "పశ్చాత్తాపపడండి! పాపక్షమాపణ గురించి మీలో ప్రతి ఒక్కరూ యేసు క్రీస్తు పేర బాప్తిసం పొందండి. అలా చేస్తే పవిత్రాత్మ అనే వరం మీరు పొందుతారు"


## బాప్తిస్మం (కొనసాగింపు)

అని జవాబిచ్చాడు. ఈ జవాబు వారు దేవుని రాజ్య పౌరులుగా మారడానికి వారు పాటించ
వలసిన నియమాలను తేటగా చూపిస్తుంది. మొదట వారు పశ్చాత్తాపం అను మొదటి
అపో కా 2:38,41 అడుగును ప్రారంభించారు. వారు తమ పాపాలనుండి మరలి దేవునివైపు తిరిగారు.
అపో కా 8:38 రెండవదిగా వారు బాప్తిస్మం పొందారు. - నీటిలో ముంచబడ్డారు.


## బాప్తిస్మం అనగానేమి?

మత్తయి 28:19 బాప్తిస్మం ఇయ్యండి అనే ఆజ్ఞ సాక్షాత్తు యేసుప్రభువే ఇచ్చారు. "కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనాలలో శిష్యులను చేయండి. తండ్రి కుమార పవిత్రాత్మల పేరట వారికి బాప్తిస్మం ఇవ్వండి," బాప్తిస్మం ద్వారా నీవు క్రీస్తు మరణ పునరుత్థానాలలో ఐక్యపరచ బడుదువు. నీవు పాత జీవితానికి అనగా పాప జీవితానికి మృతుడవై యేసు నందున్న నూతన జీవితమును జీవించుటకై పునరుత్థానుడవయ్యావు అన్నమాట! పౌలు ఈ విధంగా
రోమా 6:3,4 బోధిస్తున్నాడు: "యేసు క్రీస్తులోకి బాప్తిసం పొందిన మనం, ఆయన మరణంలోకి బాప్తిసం పొందామని మీకు తెలియదా? గనుక మరణంలోకి బాప్తిసం పొందడం ద్వారా ఆయనతో కూడా పాతిపెట్టబడ్డాం. ఎందుకంటే, తండ్రి అయిన దేవుని మహాత్యం క్రీస్తును చనిపోయిన వారిలోనుంచి లేపినట్టే మనం కూడా క్రొత్త జీవంతో బ్రతకాలి."

**యేసు మన పాపమంతటినీ భరించాడు**



**ఆయన మరణించి పాతి పెట్టబడ్డాడు**



**నూతన జీవానికై ఆయన తిరిగిలేచాడు**



### బాప్తిస్మం యేసుకు సంభవించిన మూడు విషయాలను ప్రతిబింబిస్తుంది

**1** యేసు మన పాపమంతటిని మరియు శిక్షనంతటినీ తనపై వేసికొన్నాడు. మన వలన ఆయనకు మరణశిక్ష విధించబడింది.
2 కొరింతు 5:21 "మనం ఆయనలో దేవుని నీతిన్యాయాలయ్యేలా దేవుడే ఏ పాపం లేని ఆయనను మనకోసం పాపంగా చేశాడు."

**2** యేసు చనిపోయి, పాతిపెట్టబడినప్పుడు; ఆయన పాప బంధకాన్ని, శక్తిని విరుగ
రోమా 6:7 గొట్టాడు. "చనిపోయిన వ్యక్తి పాపంనుంచి విముక్తుడై ఉన్నాడు." యేసు పునరుత్థానుడగుటకు ఇక ఇప్పుడు సిద్ధంగా ఉన్నాడు.

**3** మూడవ దినమున యేసు పునరుత్థాను
రోమా 8:11 డయ్యాడు! ఆయన ఆత్మచేత సజీవునిగా చేయబడ్డాడు. ఇప్పుడు ఆయన పరలోకమందు
హెబ్రూ 7:25 తండ్రి కుడి పార్శ్వమున కూర్చుండి తన ద్వారా దేవుని దగ్గరకు వచ్చేవారి పక్షాన విజ్ఞాపన చేయుటకు నిరంతరం జీవిస్తున్నాడు.

## నీ బాప్తిస్మం ఈ క్రింది మూడు స్థాయిలను ప్రతిబింబిస్తుంది

ఎఫెసీ 4:22-32
1 థెస్స 1:9
లూకా 9:23-25

పాపపు అధికారం క్రింద నీ పాత జీవితం




### 1 సిలువ

సిలువ చీకటి రాజ్యంలోని నీ పాప జీవితం విషయమై నీ మరణాన్ని సూచిస్తుంది. దీని భావమేమంటే:

- నీవు స్వార్థపూరితమైన నీ పాత జీవితాన్ని వదిలి వేశావు.
- నీవు నీ పాత దేవుళ్లను అంటే నీపై అధికారం చెలాయించిన వాటిని వదిలివేశావు.
- నీవు ఇక మిగిలిన నీ జీవితానంతా క్రీస్తును వెంబడించాలని నిర్ణయించుకున్నావు. నీవు పాత జీవితపు ద్వారాన్ని నీవెనుక మూసివేసినావు మరియు క్రొత్త జీవితంలోనికి అడుగుపెట్టావు.

రోమా 6:4
1 పేతురు 2:24
రోమా 6:7

బాప్తిస్మమందు పాత
జీవితం మరణిస్తుంది




### 2 సమాధి

నీవు నీటిలో ముంచబడినప్పుడు నీ పాత జీవితం పాతిపెట్టబడినది. అది సమాధిలో ఉన్న మృతదేహంతో సమానం. పాపపుశక్తి నాశనం చేయబడింది, పాపానికి బానిసత్వం తొలగిపోయింది. “మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు ‘ఇది జరిగింది’. చనిపోయిన వాడు పాప విముక్తుడు”. ఈ మరణం నీకు విడుదల.

2 కొరింతి 5:17
కొలస్సీ 2:12
యోహాను 11:25-26
ఎఫెసి 1:19,20

సంతోషం మరియు జయంతో
కూడిన నూతన జీవితం



### 3 పునరుత్థానం

నీవు ఒక నూతన జీవితం కొరకు నీటిలో నుండి బయటికి వచ్చావు. బాప్తిస్మం నీవు రక్షింపబడినప్పుడు జరిగిన అద్భుత కార్యాన్ని తెలియజేస్తుంది. నీవు ఒక నూతన సృష్టివి!

నీవు క్రీస్తునందు విశ్వాసముంచావు గనుక నీవు క్రీస్తులోకూడా లేపబడి సజీవునిగా చేయబడ్డావు. నీవు మరణంలోనుండి జీవంలోనికి దాటివచ్చావు. ఇప్పుడు ఆయన మానవాతీతమైన పునరుత్థానపు శక్తి నీదైయున్నది!

## నీవు బాప్తిస్మం పొందాలని యేసు కోరుతున్నాడు

మార్కు 16:16 “నమ్మి బాప్తిసం పొందే వ్యక్తికి పాపవిముక్తి దొరుకుతుంది. నమ్మని వ్యక్తికి శిక్షావిధి కలుగుతుంది.” అని యేసు చెప్పారు. అంటే, ప్రతి విశ్వాసికూడా యేసుక్రీస్తుకు విధేయుడై
అపొ కా 2:41 బాప్తిస్మం పొందాలని దీనర్థం. బాప్తిస్మం ఒక్కటే నిన్ను రక్షించదుకాని, నీవు యేసునందు
రోమా 10:9,10 విశ్వాసముంచి ఆయనను నీ ప్రభువుగా అంగీకరించావు కనుక నీవు రక్షింపబడ్డావు.

## బాప్తిస్మం (కొనసాగింపు)

బాప్తిస్మం అనేది క్రీస్తునందలి నీ నూతన జీవితానికి ఒక బహిరంగ ఒప్పుకోలు. కాబట్టి,
నీవు ఒకవేళ ఇంకా తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామమున నీటి బాప్తిస్మం పొందకపోతే,
ఎఫెసీ 2:8,9 నీవు చేయవలసిన అత్యవసరమైన పని నూతన జన్మానుభవం కలిగి బాప్తిస్మం పొందటం.
అది చేయుము, నీవు ఆశ్చర్యకరంగా ఆశీర్వదించబడతావు.

## 2 సంఘం: తోటి విశ్వాసులతో సహవాసం

అపొ కా 2:41-42 ఆది సంఘ విశ్వాసులు జీవనశైలి సమూలంగా మారిపోయింది. “అప్పుడు అతడి
సందేశాన్ని సంతోషంతో అంగీకరించినవారు బాప్తిసం పొందారు. ఆ రోజు సుమారు
మూడు వేలమంది వారితో చేరారు. వీరు క్రీస్తురాయబారుల ఉపదేశంలో, సహవాసంలో,
మత్తయి 28:20 రొట్టె విరవడంలో, ప్రార్థన చేయడంలో ఎడతెగక ఉన్నారు”. ఒక విశ్వాసి ఎన్నటికీ
ఒంటరివాడుకాడు. అతడెల్లప్పుడూ దేవునితో సన్నిహిత సహవాసం కలిగియుండ
1 కొరింతు 12:12-13 గలడు. అంతేకాదు విశ్వాసులందరూ ఒక శరీరంలోని అవయవాలవలె అనుసంధానించబడి
1 యోహాను 4:19 ఐక్యపరచబడి ఉంటారు. ఇక మన మధ్య అడ్డుగోడలేవీ లేవు, ఎందుకంటే మనందరి
దృష్టి యేసుపైనే, మనము ఒకరినొకరం ప్రేమించుకొంటాం. ఎందుకంటే యేసే మొదట
మనలను ప్రేమించాడు గనుక. ఆదిమ సంఘ విశ్వాసులకు ప్రేమ అనునది వాస్తవం
మరియు ఆచారాత్మకంగా ఉంది. వారు ప్రతి దినం గృహములలోనే కూడుకొనెడివారు.



అపొ కా 2:44-47 వారు తమకున్న దానంతటినీ పంచు
అపొ కా 4:32-35 కొనెడివారు గనుక వారిలో కొరతగల
వారెవరూ ఉండేవారు కాదు. వారు
ప్రార్థించడానికి, దేవున్ని స్తుతించడానికి
1 కొరింతు 11:23-36 మరియు కలిసి రొట్టె విరుచుటకు
కూడుకొన్నప్పుడు గొప్ప ఆనందం కలిగేది.
వారి చుట్టూవున్న ప్రజలు వారిని చూసి
ఇష్టపడేవారు.

వారు యేసుపై దృష్టివుంచి, ఆయనతో సన్నిహిత సహవాసంతో జీవిస్తుండగా ఏమి జరిగిందో చూడండి: “ప్రభువు రక్షణ పొందుచున్నవారు అనుదినం వారితో చేర్చబడు చుండెను”

నీకు కావలసినది కూడా అదే: ప్రభువును విశ్వాసించిన వారితో సన్నిహిత సహవాసం. దేవున్ని సంతోషంతో స్తుతించే వారితో, ప్రజలను రక్షించి, స్వస్థపరిచి, విడుదలను కలిగించే దేవుని శక్తి ఉన్న విశ్వాసుల గుంపులో నిన్ను కలుపమని దేవున్ని అడుగు. ఒకవేళ నీవు చేయగలిగితే ఇతర విశ్వాసుల సహవాసం కోసం నీ గృహాన్ని తెరిచి ఉంచు. దేవుని ప్రేమను వ్యక్తం చేయడం ఆరంభించు, అప్పుడు ఇతరులు ఆయన వైపు ఆకర్షించ బడతారు.

## 3 బైబిల్ నీ అనుదిన ఆహారం

అపొ కా 2:42 ఆది సంఘంలోని మొదటి తరం విశ్వాసులు బైబిల్‌లో కనిపించే అపొస్తలుల బోధయందు
లక్ష్యముంచారు లేక వారి బోధను ఆసక్తితో అవలంభించారు. అవిశ్వాసులు వాక్యమును

వినుటకును, నేర్చుకొనుటకును మరియు తాము పొందినదాన్ని గ్రహించినదాన్ని ఇతరులతో పంచుకొనుటకు కూడుకొనేవారు.



దేవుని వాక్యం ఆహారం వంటిది. ఒక శిశువుకు తరచుగా
1 పేతురు 2:2 ఆహారం అవసరమౌతుంది. అట్లే నీకు కూడా! క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై, నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయంలో ఎదుగు నిమిత్తం ఆ పాలను అపేక్షించుడి. ఒక విశ్వాసి దేవుని వాక్యాన్ని స్వీకరించి, దాని ప్రకారం జీవించిన కొలది అతడు విశ్వాసమందు ఎదుగుతాడు.

ప్రతి దినం బైబిల్‌తో సమయం గడుపకుండా ఏదియు నిన్ను ఆటంకపరచనియ్యకు. దేవుని వాక్యంను పఠించు, ధ్యానించు. నీతో స్పష్టంగా మాట్లాడిన వచనాలను మరియు ఆయా భాగాలను అండర్‌లైన్ చేసుకొని కంఠత చేయి. నీవు దేవునితో అధిక సమయం గడిపినట్లయితే, మీరు ఆయన స్వారూప్యంలోనికి ఎదిగెదరు. మీరు నేర్చు కొన్నదానిని ఇతరులతో పంచుకొనండి, అప్పుడు మీరు వారికి ఆశీర్వాదకరంగా ఉంటారు.

## 4 ప్రార్థన మరియు ఆరాధన

అపొ కా 2:42 ఆది సంఘంలోని మొదటి తరం విశ్వాసులు ప్రార్థన కొరకు తమను తాము సమర్పించు
అపొ కా 2:47 కొన్నారు. వారంతా కలిసి దేవుని స్తుతించేవారు. అది విశ్వాసుల నూతన జీవనశైలిలో ఒక భాగమైపోయింది.

దేవునితో సహవాసం కలిగి ఉండటానికి ప్రార్థన ఒక మార్గం. ఎదుటి వ్యక్తితో మాట్లాడి నట్లే దేవునితో మాట్లాడుతూ నీ హృదయంలో ఉన్న విషయాలను గూర్చి నీవు ప్రార్థించ వచ్చును. నీ జీవితంలోని అత్యవసరాలను, మాటలకు అందని నీ తీవ్రమైన వేదనలను
ఫిలిప్పీ 4:6 ఆత్మయైయున్న దేవునితో నీ విన్నపాలను ప్రార్థనా విజ్ఞాపనల ద్వారా తెలియచేయవచ్చు. హృదయాలను చూచే దేవుడు నీకు కావలసినవాటిని అర్థంచేసుకోగలడు.

మొదటి తరం విశ్వాసులు కూడి కలిసి ప్రార్థించారు. వారు మనం అనుసరించడానికి మాదిరిని ఉంచిపోయారు. ఏకీభవించి చేసే ప్రార్థన గురించి యేసుప్రభువే ఒక వాగ్దానాన్ని
మత్తయి 18:19,20 ఇచ్చారు. "భూమిమీద మీలో ఏ ఇద్దరూ దేవుణ్ణి అడిగే దేని విషయంలోనైనా ఏకీభవిస్తే, పరలోకంలో ఉన్న నా తండ్రి వారికి అది చేస్తాడు. ఎందుకంటే, నా పేర ఇద్దరు ముగ్గురు ఎక్కడ సమకూడుతారో అక్కడ నేనూ వారి మధ్య ఉంటాను." ఇతరులతో కలిసి ఏకీభవించి చేసిన ప్రార్థన ఎంతో శక్తివంతమైనది!

### ప్రార్థన పరిస్థితులను మార్చివేయును

ఎప్పుడైతే యేసునందు విశ్వాసులు నిజంగా ఐకమత్యంతో ప్రార్థిస్తారో, అప్పుడు వారి ప్రార్థనలు పరిస్థితులను మార్చివేస్తాయి.

అపొ కా 12:5 పేతురు చెరసాలలో ఉన్నప్పుడు, సంఘం అత్యాసక్తితో పేతురు విడుదల కోసం దేవునికి ప్రార్థించింది. పేతురు రెండు సంకెళ్ళ చేతబంధించబడి, ఇద్దరు సైనికుల మధ్య నిద్రిస్తుండగా మరియు కావలివారు తలుపు ఎదుట చెరసాల కాచుకొనుచుండగా అతడు ఒక అసాధ్యమైన పరిస్థితులలో ఉండెను. అయినప్పటికినీ వారి ప్రార్థనలకు జవాబుగా దేవుడు పేతురును ఆశ్చర్యంగా విడిపించాడు.

## ప్రార్థన మరియు ఆరాధన (కొనసాగింపు)

మరొక సందర్భంలో అధికారులు మొదటి తరం విశ్వాసులను బెదిరించి, వారు యేసును గూర్చి బోధింపకుండా అడ్డగించ ప్రయత్నించగా "వారు ఏక మనసుతో దేవునికి
అపో కా 4:24-31 స్వరమెత్తి ఇలా అన్నారు.... వారు ప్రార్థన చేసినప్పుడు వారు సమకూడిన స్థలం కంపించింది. వారందరూ పవిత్రాత్మతో నిండిపోయి దేవుని వాక్కు ధైర్యంతో చెప్పారు."

మన దేవుడు ఘనుడు, ఆశ్చర్య అద్భుతకరుడు. మరియు ఆయన మన స్తుతికి, ఆరాధనకు పాత్రుడు. కాబట్టి ఇతరులతో కూడుకొని కలిసి ఆయనను స్తుతించడానికి, ఆరాధించడానికి సహాయం తీసికో. నీ దేవునికి ఆనందకరమైన స్తుతి కీర్తనలు పాడు, ఆయన మంచివాడనీ ఆశ్చర్యకరుడనీ న్యాయవంతుడనీ ప్రకటించు. నీవు పవిత్ర జీవితం కలిగి ఆత్మతో సత్యంతో దేవున్ని నిజంగా స్తుతించినపుడెల్లా అదృశ్యలోకంలో కార్యం
2 దిన 5:13,14 జరుగును. దేవుని సన్నిధి దిగివస్తుంది. ఎక్కడైతే విశ్వాసుల జీవితాలు దేవునికి నిజమైన స్తుతి, ఆరాధన ఉంటాయో అక్కడ దేవునికి సరైన స్థానం ఇవ్వబడుతుంది. ఆయన
కీర్తన 22:3 పరిపాలన చేయడానికి, తన శక్తిని చూపడానికి దిగివస్తాడు. "నీవు పవిత్రుడవు. ఇస్రాయేల్ ప్రజల స్తుతులతో సింహాసనాసీనుడవు."


## 5 ఇతరులకు యేసును గూర్చి ప్రకటించు

మొదటితరం విశ్వాసుల జీవనవిధానం అద్భుతమైన ఫలితాలను సాధించింది. వారు దేవుని
అపో కా 2:41,47 స్తుతించుటకు ఆనందంతో గృహాలలో కూడుకొన్నారు. మరియు ప్రజలు ప్రతి దినం రక్షించ
అపో కా 4:32,33 బడ్డారు. వారు ప్రేమ, ఐక్యతలతో జీవించి గొప్పశక్తితో సువార్తను ప్రకటించారు. దేవుడు
అపో కా 5:12-16 సూచకక్రియలను, మహత్కార్యములను చేయగా "అధిక సంఖ్యలో విశ్వాసులైన స్త్రీ పురుషులు ప్రభువుతో చేరుతూ వచ్చారు." దేవునితోనూ, ఒకరితోనొకరునూ సన్నిహిత సహవాసంలో జీవించుట వలన వచ్చిన ఆశ్చర్యకరమైన ప్రతిఫలాన్ని గమనించావా? అటువంటి వాతావరణంలో ఒక పొరుగు వానితో "మా యింటికి రండి, వచ్చి మా స్నేహితులను కలుసుకోండి" అని చెప్పటం సులభంగా ఉంటుంది. వచ్చిన వారు మన స్నేహితులను మాత్రమే కాదుగాని, వారు యేసును కూడా కలుసుకొందురు. ఇది నీ జీవన విధానం కూడా కాగలదు. దేవుని నుండి నీవు పొందుకున్నదానిని ఇతరులతో పంచు కొన్నప్పుడు ఇతరులు మరణంలోనుండి నిత్యజీవంలోనికి తీసుకొని రాబడడం అట్లు జరగడాన్ని కన్నులారా చూడడంలోని అమిత ఆనందాన్ని నీవు పొందుతావు. నీవు ఇతరులలో సువార్తను ఎంత ఎక్కువగా పంచుకుంటావో అంత ఎక్కువగా ప్రభువులో నీవు బలంగా ఎదుగుతావు.

### అభినందనలు!

"జీవానికి ద్వారం" అనే ఈ పుస్తకంలో చివరి పాఠాన్ని నీవు చదివి ముగించావు. దీని ద్వారా నీవు నేర్చుకొనిన మిగిలిన నీ జీవితమంతటిపై ప్రభావం చూపుతుంది. అపుడప్పుడు కొంత సమయం కేటాయించి ఈ పుస్తకంలోని ప్రాథమిక విషయాలను మరలా మరలా పరిశీలిస్తూ చదవండి.

## బైబిల్ అన్వేషణ




మన చేతికి ఐదు వ్రేళ్ళు ఉన్నట్లుగా నీ జీవితంలో ఒక భాగంగా చేసికొని పాటించవలసిన ఐదు ముఖ్య విషయాలను నీవు నేర్చుకొన్నావు. మొదటిదైన బాప్తిస్మం జీవితంలో ఒక్కసారి తీసుకొనవలసిదే గాని మిగిలినవి ప్రభువైన యేసుక్రీస్తు అనుచరుడివిగా నీవు ప్రతిదినం పాటించవలసినవి.



**అభ్యాసం 1: బాప్తిస్మం**

ఎ. బాప్తిస్మంను గూర్చిన ఈ బైబిల్ భాగాలను అధ్యయనం చేసి ప్రశ్నలకు జవాబులు వ్రాయి:

- మత్తయి 28:18-20. బాప్తిస్మం ఇమ్మని ఆజ్ఞాపించినదెవరు?

---

- మార్కు 16:16, అపొ కా 2:38; 18:8. ఒక వ్యక్తి బాప్తిస్మం పొందుటకు ముందు ఆవశ్యకమైనదేమిటి?

---

- అపొ కా 8:36-38. బాప్తిస్మం కొరకు అనుసరించవలసిన విధానమును వర్ణించుము

---

- అపొ కా 16:14,15, 30-34. రక్షణ సందేశంనకు కుటుంబము ఎలా స్పందించింది?

---

- అపొ కా 16:34. విశ్వాసం మరియు బాప్తిస్మం ఏ భావోద్రేకమును రేకెత్తించును?

---

(బి) రోమా 6:1-14 చదివి నీ నోట్‌బుక్‌లో నీవు గ్రహించినదానిని క్లుప్తంగా వ్రాయి



## బైబిల్ అన్వేషణ (కొనసాగింపు)

2 కొరింతి 5:17

**అభ్యాసం 2: ఒక విశ్వాసిగా నీ అనుదిన జీవితం**

నీవు రక్షించబడినప్పుడు నీవొక నూతన వ్యక్తిగా మారావు., "పాతవి గతించెను, ఇదిగో కొత్తవాయెను. ఇప్పుడు సాక్షాత్తు దేవునితోనే ఒక బలమైన బంధంతో జీవిస్తావు. అపొ కా 2 నుండి 4 అధ్యాయాలు చదివి, ఆది సంఘ విశ్వాసుల జీవితంలో భాగమైన 8 నుండి 10 విషయాలను ఈ క్రింద వ్రాయుము.

## కార్యాచరణ సమయం

యాకోబు 2:26

క్రియలు లేని విశ్వాసం మృతం. నీవు ఈ పాఠంలో నేర్చుకొన్న సారాన్ని ఆచరణలో పెట్టడానికి సహాయకరంగా ఉండే ఒక 5 అంశాల కార్యక్రమాన్ని ఇస్తున్నాము:

1. ***సహవాసం:*** బైబిల్‌ను సరియైన విధంగా బోధించేది మరియు యేసును హృదయ పూర్వకంగా ప్రేమించే సభ్యులుగల ఒక సంఘంను గాని లేక ఒక సహవాసాన్ని గాని కనుగొని వారిలో నమ్మకంగా కలుసుకొనుము.
2. ***బాప్తిస్మం:*** నీవు నీ పాపాలనుండి మరలి, యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించిన ట్లయితే, ఇప్పుడు నీవు బాప్తిస్మం పొందకుండా నీకు ఆటంకమేదీ లేదు. గనుక నీకు బాప్తిస్మమిమ్మని సంఘ నాయకులను (పాష్టరుగారిని) అడుగు. (అపో కా 8:12-16)
3. ***బైబిల్:*** బైబిల్‌తోనే నీ రోజును ప్రారంభించి ముగించు. మత్తయి సువార్తతో ప్రారంభించు. తరువాత అపో కా లను చదువు. అలా చదువుతూ వెళ్ళు. పాత నిబంధనలో ఆదికాండముతో ప్రారంభించి, తరువాత కీర్తనలు. దేవుడు నీతో మాట్లాడిన వాటిని వ్రాసుకొనుము. ప్రతి దినం దేవుడు నీతో మాట్లాడతాడని ఎదురు చూడు.
4. ***ప్రార్థన మరియు ఆరాధన:*** "ఎడతెగక ప్రార్థించు". ప్రతి విషయంను గూర్చి నీవు వ్యక్తిగతంగాను, కుటుంబంతో కలిసి ప్రార్థించు. నీ దినచర్యను ప్రార్థనతోనే ప్రారంభించి ప్రార్థనతోనే ముంగించు. సాధ్యమైనని సార్లు తోటి విశ్వాసులతో కలిసి ప్రార్థించు. దేవుడు నీ ప్రార్థన ఆలకించి నీకు జవాబునిస్తాడు. (1 థెస్స 5:17)
5. ***ఇతరులకు యేసును గూర్చి చెప్పు:*** దేవుని ప్రేమను మరియు శక్తిని గూర్చిన శుభవార్తను ఇతరులతో చెప్పు. మొదట నీ కుటుంబానికి, స్నేహితులతో ప్రారంభించు. ఈ రోజే ప్రారంభించు!

**యేసుక్రీస్తుతో నీ ఉత్సాహభరిత జీవితం**
**ప్రారంభమైంది. దేవునికి స్తోత్రం!**

## కంఠస్థ సమయం

### దేవుని వాక్యంను కంఠస్థం చేసి నీ నోటితో పలుకు

ఈ క్రింది ఒక కంఠస్థ వాక్యం ఇయ్యబడింది. దానిని బిగ్గరగా అనేకసార్లు చదువు. ఈ పాఠంలోని మరి రెండు వాక్యాలను ఎన్నుకొని వాటిని కూడా కంఠస్థం చేయి.

**"కాబట్టి ఎవరైనా క్రీస్తులో ఉంటే ఆ వ్యక్తి కొత్త సృష్టి. పాతవి గతించాయి. ఇవిగో అన్నీ క్రొత్తవి అయ్యాయి."** *2 కొరింతి 5:17*

నీవు దేవుని వాక్యప్రకారం ప్రవర్తించినప్పుడు మరియు నీవు నేర్చుకొనిన దానిని ఆచరణలో పెట్టినప్పుడు నీకు జరిగిన వాటిని వ్రాసుకొనుటకు ఈ పేజీలను ఉపయోగించుకోనుము.

**మరింత సమాచారం కొరకు దయచేసి సంప్రదించండి:**

# జీవానికి ద్వారం

దేవున్ని తెలుసుకొనుటలో మొదటి అడుగు వేయడానికి మరియు బైబిల్ నుండి ముఖ్య సత్యాలను వెలికి తీయడానికి!

జీవానికి ద్వారం అనే ఈ పుస్తకం ఐదు ముఖ్య పాఠాలను దేవుని వాక్యమైన బైబిల్ నుండి కలిగిఉంది. ఈ జీవితాన్ని, రాబోవు జీవితాన్ని ప్రభావితంచేసే, నీతి, సంతోషం అనే తాళపు చెవులను ఈ పుస్తకం కలిగిఉంది.

జీవానికి ద్వారం అనే ఈ పుస్తకం వ్యక్తిగత మరియు సామూహిక బోధకుకూడా ఉపయోగపడుతుంది.

MediaServe